News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :102 | ఖమ్మం | గురువారం, మే 29, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


## తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్రమంత్రి సీరియస్ వార్నింగ్!

- కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలతో పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి అసహనం
- అనుమతి లేకుండా ప్రెస్ మీట్లు పెడితే కఠిన చర్యలని స్పష్టం
- పార్టీ కార్యాలయాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వాడొద్దని సూచన
- బీజేపీ బాధ్యత గల పార్టీ అని, ప్రజల పక్షాన నిలవాలని పిలుపు



తెలంగాణలోని పార్టీ నేతల తీరుపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బుధవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ముఖ్య నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలతో పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇకపై ఇటువంటి ధోరణులను సహించేది లేదని, గీత దాటితే కఠిన చర్యలు తప్పవని ఆయన గట్టిగా హెచ్చరించారు.పార్టీ కార్యాలయాన్ని కొందరు తమ వ్యక్తిగత అవసరాలకు, ప్రచారాలకు వాడుకుంటున్నారని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఆఫీసులో కేవలం పార్టీ విధానాలకు అనుగుణంగానే మాట్లాడాలని, పార్టీ ప్రయోజనాలను దెబ్బతీసేలా ఎవరూ ప్రవర్తించకూడదని ఆయన సూచించారు.ముఖ్యంగా, నేతలు ఇష్టానుసారంగా ప్రెస్ మీట్లు నిర్వహించి, వ్యక్తిగత దూషణలకు దిగడంపై కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకమీదట పార్టీ నాయకులు

వివరాలు 2లో..



# గ్రూప్-1 అభ్యర్థులకు అన్యాయం చేశారు

- నియామక పత్రాలు ఇద్దామనుకునేలోపు కోర్టుల్లో కేసులు వేసి.. వారి నోటికాడ కూడు లాగేశారు
- వారిని నిలదీయండి
- సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానంలో సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- పదేళ్లు అధికారంలో ఉన్నవారు వారి కుటుంబ సభ్యుల ఉద్యోగాలకే ప్రాధాన్యమిచ్చారని వ్యాఖ్య

పదేళ్లు అధికారంలో ఉన్నవారు ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయకుండా వారి కుటుంబ సభ్యుల ఉద్యోగాలకే ప్రాధాన్యమిచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఎంపీగా ఓడిపోయిన ఆరు నెలలకే ఎమ్మెల్సీ ఉద్యోగం ఇచ్చారని, గ్రూప్–1, 2, డీఎస్సీ నోటిఫికేషన్లు వేయకుండా కాలయాపన చేశారని విమర్శించారు. తాము అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలను ఇచ్చామని, ప్రైవేటు, కార్పొరేటు సంస్థల్లో లక్షమందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. కిందటి సంవత్సరం ఎస్సీ గురుకుల విద్యాలయాల్లో చదివి ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ఇంజినీరింగ్, మెడికల్ తదితర విభాగాల్లో సీట్లు పొందిన విద్యార్థులకు బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ముఖ్యమంత్రి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. "అప్పటి ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు ప్రకటించండని నిరుద్యోగులు ఆందోళన చేస్తే వివిధ స్కీముల ద్వారా రుణాలిస్తాం. తీసుకోండంటూ సలహా ఇచ్చారు. డిగ్రీలు, పీజీలు పూర్తి చేసిన వారు చెప్పులు కుట్టాలా? చేపలు పట్టాలా? ఎస్టీ యువకులను పందులను పెంచండంటూ సలహాలిచ్చారు. గ్రూప్–1కు ఎంపికైన వారికి నియామక పత్రాలు ఇద్దామనుకునేలోపు నోటికాడ కూడు లాగేసినట్టు కోర్టుల్లో కేసులు వేయించారు. వారిని నిలదీయండి. వరుసగా ఉద్యోగాల నోటిఫికేషన్లను విడుదల చేస్తే అభ్యర్థులు పరీక్షలు రాస్తారు. ఉద్యోగాలు రానివారు ప్రత్యామ్నాయాలను ఎంచుకుంటారు. నోటిఫికేషన్లతో మభ్యపెడితే వారి సమయం వృథా అవుతుంది.. వయస్సు పెరుగుతుంది..

వివరాలు 2లో..

## పని ప్రారంభించకుండా అంచనాలు పెంచడమే ప్రజాపాలన



'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల పని ప్రారంభించకుండానే..నిర్మాణ వ్యయ అంచనాలను గణనీయంగా పెంచడమే కాంగ్రెస్ మార్క్ ప్రజాపాలన' అని భారాస సీనియర్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఇదంతా రూ.వేలకోట్లు దండుకునేందుకు

వివరాలు 2లో..

## రాజీవ్ యువవికాసం మంజూరు పత్రాల పంపిణీ పకడ్బందీగా జరగాలి



హైదరాబాద్: రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున (జూన్ 2) రాజీవ్ యువవికాసం మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్ధిదారుల జాబితాను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు ఇవ్వాలని, వారి అనుమతితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం

వివరాలు 2లో..

## ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన కేంద్రం

- 2025-26 ఖరీఫ్‌కు 14 పంటల కనీస మద్దతు ధర పెంపు
- వరి ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ. 2,369కి చేరింది
- నైజర్‌సీడ్‌కు అత్యధికంగా రూ. 820 పెరుగుదల
- సవరించిన వడ్డీ రాయితీ పథకం కొనసాగింపునకు ఆమోదం
- కిసాన్ క్రెడిట్ కార్డుపై రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు
- సమయానికి చెల్లిస్తే వడ్డీలో అదనపు రాయితీ

వివరాలు 2లో..



## గాజాలో హమాస్‌కు మరో దెబ్బ: కీలక కమాండర్‌ను హతమార్చినట్లు నెతన్యాహూ ప్రకటన

- హమాస్ గాజా చీఫ్ ముహమ్మద్ సిన్వార్ హతం
- ఇజ్రాయెల్ సైన్యం దాడిలో మృతి చెందినట్లు ప్రధాని నెతన్యాహు వెల్లడి
- మే 14న జరిగిన వైమానిక దాడిలోనే తీవ్ర గాయాలు
- ఖాన్ యూనిస్‌లోని ఆసుపత్రి కింద భూగర్భ స్థావరంలో లక్ష్యంగా దాడి
- ఇజ్రాయెల్ పార్లమెంటులో నెతన్యాహు అధికారిక ప్రకటన

వివరాలు 2లో..



## విజయవాడలో బంగారు బిస్కెట్ల స్కీం పేరుతో రూ. 10 కోట్ల మోసం!



- చీటీల తరహాలో బంగారం స్కీం ప్రవేశపెట్టిన వ్యాపారి
- సుమారు 65 మంది బాధితుల నుంచి కోట్లలో వసూలు
- పోలీస్ స్టేషన్‌కు క్యూ కట్టిన బాధితులు
- నిందితుడి కోసం ప్రత్యేక బృందంతో పోలీసుల గాలింపు

వివరాలు 2లో..

## హైకోర్టు సీజేగా జస్టిస్ ఎ.కె.సింగ్

- త్రిపుర నుంచి బదిలీ
- ఆయన స్థానంలో జస్టిస్ ఎం.ఎస్. రామచంద్రరావు
- మద్రాస్ హైకోర్టుకు తెలంగాణ నుంచి జస్టిస్ టి.వినోద్‌కుమార్
- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు



తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్(ఎ.కె.సింగ్)ను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న ఆయనను తెలంగాణకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని

వివరాలు 2లో..

## చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?

- కడప జిల్లా కంబాలదిన్నెలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య
- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- బంధువే ఈ దారుణానికి పాల్పడటం సమాజానికి సిగ్గుచేటని పవన్ ఆవేదన
- నిందితుడిని కఠినంగా శిక్షించి, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని పిలుపు

వివరాలు 2లో..



## కోవర్టులను పంపించాలనుకుంటున్నారా... మీ ఆటలు సాగవు: చంద్రబాబు



- మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- కోవర్టులను పంపి హత్యారాజకీయాలు చేస్తున్నారన్న చంద్రబాబు
- తాను ఇప్పుడు ఎవ్వరినీ నమ్మడం లేదని వెల్లడి


వివరాలు 2లో..

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. కడపలో జరుగుతున్న మహానాడు రెండవ రోజు కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు పల్నాడు, ప్రకాశం జిల్లాలలో జరిగిన తెలుగుదేశం పార్టీ నేతల హత్యలను ప్రస్తావిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ హత్యలపై తనకు అనుమానం వచ్చిందని ఆయన అన్నారు.

## ఏపీలో పూర్తిగా విస్తరించిన నైరుతి రుతుపవనాలు

- ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు
- మే 26 రాయలసీమలో ప్రవేశం
- మే 28 నాటికి రాష్ట్రమంతటా విస్తరణ
- అధికారికంగా ప్రకటించిన ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ
- రాష్ట్ర ప్రజలకు ఉపశమనం, వర్షాకాలం ఆరంభం

వివరాలు 2లో..



# విజయవాడలో బంగారు బిస్కెట్ల స్కీం పేరుతో రూ. 10 కోట్ల మోసం!

చీటీ పాటల తరహాలో ఓ స్కీం పెట్టి, పాడుకున్న వారికి బంగారం బిస్కెట్లు ఇస్తానని నమ్మించి, చివరికి డబ్బుతో ఉడాయించాడో ఘరానా మోసగాడు. విజయవాడలో జరిగిందీ ఘటన. అయోధ్యనగర్‌కు చెందిన ముచ్చర్ల శ్రీనివాస్ గతంలో పచ్చళ్ల వ్యాపారం చేస్తూ స్థానికులతో మంచి పరిచయాలు పెంచుకున్నాడు. పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తుండటంతో అందరూ అతడిని నమ్మారు. గతంలో చీటీలు వేసి సక్రమంగా డబ్బులు చెల్లించడంతో మరింత విశ్వాసం చూరగొన్నాడు. ఇదే అదునుగా భావించిన శ్రీనివాస్ బంగారం ధరలు రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో తక్కువ ధరకే బంగారం అందిస్తానంటూ ఓ కొత్త పథకాన్ని తెరపైకి తెచ్చాడు.ఆ స్కీం ప్రకారం.. ఇందులో చేరిన సభ్యులు ప్రతినెలా ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం 5 గ్రాముల బంగారానికి సమానమైన సొమ్ము చెల్లించాలి. ఈ స్కీంలో మొత్తం 25 మంది ఉంటారు. ప్రతి నెలా పాట నిర్వహించి పాడుకున్న వారికి 125 గ్రాముల బంగారం బిస్కెట్ ఇస్తారు. అయితే, పాడుకున్న సభ్యుడు ఆ తర్వాతి నెల నుంచి అదనంగా మరో 3 గ్రాములకు సమానమైన సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది.

దీనివల్ల మొదటి నెలలో పాట పాడుకున్న వారికి 125 గ్రాముల బంగారం లభిస్తే, రెండో నెలలో పాట పాడుకునేవారికి 128 గ్రాముల బంగారం, మూడో నెలలో 131 గ్రాముల బంగారం... ఇలా ప్రతినెలా దక్కే బంగారం పరిమాణం పెరుగుతూ వస్తుందని నమ్మించాడు. దీంతో, ఎక్కువ బంగారం వస్తుందనే ఆశతో చాలామంది సభ్యులు పాట పాడుకోకుండా తమ వాటా సొమ్మును శ్రీనివాస్ వద్దే జమ చేస్తూ వచ్చారు.

**బోర్డు తిప్పేసిన వ్యాపారి**

స్కీమ్ చివరి దశకు చేరుకోవడంతో సభ్యులకు పెద్ద మొత్తంలో బంగారం అందజేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో తనకు భారీ నష్టం వస్తుందని గ్రహించిన శ్రీనివాస్ బోర్డు తిప్పేసి పరారయ్యాడని బాధితులు ఆరోపిస్తున్నారు. శ్రీనివాస్ తనకు రూ.కోటి విలువైన బంగారం ఇవ్వాల్సి ఉందని అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన చలువాది లక్ష్మణుడు అనే బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నిన్న 65 మంది బాధితులు అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని

తమ గోడు వెళ్లబోసుకున్నారు. లక్ష్మణుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మోసం విలువ సుమారు రూ.10 కోట్ల వరకు ఉండవచ్చని బాధితులు అంచనా వేస్తున్నారు. అజిత్‌సింగ్‌నగర్ సీఐ వెంకటేశ్వర్లు నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందం నిందితుడు శ్రీనివాస్ కోసం గాలిస్తోంది. నిందితుడు పట్టుబడితేనే మోసం పూర్తి స్వరూపం, ఎంతమంది బాధితులున్నారు, వారికి ఎంత బంగారం లేదా డబ్బులు చెల్లించాలనే విషయాలపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు.

# చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?

వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం కంబాల దిన్నె గ్రామంలో నాలుగు రోజుల క్రితం జరిగిన మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని పసిమొగ్గపై బంధువుగా చెప్పబడుతున్న వ్యక్తే ఈ ఘాతుకానికి పాల్పడటం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వార్త తన హృదయాన్ని తీవ్రంగా కలచివేసిందని, సమాజంగా మనం ఎక్కడ విఫలమవుతున్నామనే ప్రశ్న మన

ముందు నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం? యావత్ సమాజం తలదించుకునే ఆకృత్యానికి పాల్పడిన అటువంటి నరరూప మృగాళ్ళను కఠినంగా శిక్షించాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. "గతంలో కథువాలో ఆసిఫా అనే చిన్నారిపై జరిగిన దారుణమైన అఘాయిత్యం, హత్య ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. అప్పుడు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాటం చేశాను. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని బలంగా కోరుకున్నాను. అయినా మళ్లీ ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయంటే, నిందితుల్లో చట్టం నుంచి తప్పించుకోవచ్చనే ధీమా కారణం కావొచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ దారుణానికి పాల్పడిన కిరాతకుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. నిందితుడికి అత్యంత కఠినంగా శిక్ష పడేలా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక చర్యలకు పాల్పడాలంటేనే

భయం పుట్టేలా చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులను, డీజీపీని, హోంశాఖ మంత్రి అనిత గారిని ఆయన కోరారు.చిన్నారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పవన్ కల్యాణ్, నిందితులకు కఠిన శిక్ష పడేలా కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. చిన్నారులపై జరుగుతున్న ఇలాంటి అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి సమాజం మొత్తం మేల్కోవాల్సిన అవసరం ఉందని, దోషులకు కఠిన శిక్షలు విధించడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలను నివారించగలమని ఆయన అభిప్రాయపడ్డారు.

# గ్రూప్-1 అభ్యర్థులకు అన్యాయం చేశారు

- మొదటి పేజి తరువాయి

సమయం వృథా కాకుండా ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు చేపట్టాం" అని సీఎం వివరించారు.

**ఆకర్షణలవైపు మళ్లొద్దు...పదేళ్లు కష్టపడండి**

"జీవితంలో మీరు తొలిమెట్టు ఎక్కుతున్నారు. చదువుకోకుండా పక్కదారి పట్టించే ప్రలోభాలుంటాయి. వాటికి లోనుకాకుండా కష్టపడి కెరీర్‌లో రాణించండి. పదేళ్లు గట్టిగా నిలబడితే చాలు. ఇంజినీర్లు, డాక్టర్లు, ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లు, ఐఎఫ్ఎస్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులవుతారు. ఆకర్షణల్లో పడితే అంతే.. జీవితాంతం మీరు, మీ తల్లిదండ్రులు బాధపడతారు. కష్టపడండి.. మీలో అపారమైన ప్రతిభ, ఆత్మవిశ్వాసాలున్నాయి" అని సీఎం అన్నారు. ఎస్సీలు, బీసీలు, మైనార్టీలకు వేర్వేరు గురుకులాలకు బదులుగా... ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. "సమీకృత గురుకుల పాఠశాలల పేరుతో రూ.25 వేల కోట్లు వృథా చేస్తున్నారంటూ ఓ రాజకీయ పార్టీకి చెందిన పత్రిక విమర్శలు చేసింది. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వారు సంక్షేమాన్ని చిన్నచూపు చూశారు. ఇప్పుడు మేము సంక్షేమాన్ని మరో స్థాయికి తీసుకెళ్తున్నాం" అని సీఎం రేవంత్ వివరించారు.

హైదారాబాద్ బంజారాహిల్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సీ గురుకులాలలో చదివి, ఎన్ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, సర్టిఫికెట్లు అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో మందుల సామేల్, బక్కి వెంకటయ్య, కడియం కావ్య, పొన్నం ప్రభాకర్, గడ్డం ప్రసాద్, భట్టి విక్రమార్క, షబ్బీర్ అలీ, నాగరాజు, కాలె యాదయ్య, అడ్లూరి లక్ష్మణ్, వంశీకృష్ణ, కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు

**ఇంజినీర్లు, వైద్యులు, సివిల్ సర్వెంట్లు..**

"ఎస్సీ గురుకులాల్లో చదువుకున్న పిల్లలు ఐఐటీలు, ఎన్ఐటీలు, వైద్యకళాశాలల్లో ప్రవేశాలు పొంది ఇంజినీర్లు, వైద్యులుగా వృత్తిని ఎంచుకోవడం సంతోషంగా ఉంది. కొందరు సివిల్స్‌కు సిద్ధమవుతున్నారు. వృత్తి, ఉద్యోగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకుని రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములవ్వండి. మీరు దేశ, విదేశాల్లో ఎక్కడున్నా మీ గ్రామాల వారు, మీ తల్లిదండ్రులు ఎప్పటికీ మిమ్మల్ని మర్చిపోరు. విద్యకున్నంత శక్తి అది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చదువు, ప్రతిభ కారణంగానే రాజ్యాంగ నిర్మాతగా ఎదిగారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీలు కడియం కావ్య, డాక్టర్ మల్లు రవిలు వారి కులం కారణంగా ఆ పదవుల్లోకి రాలేదు. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన ప్రతిభతోనే ఆర్థికశాఖను సులువుగా నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి చదువే ఏకైక మార్గమంటూ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి వినూత్న విధానాలను ప్రతిపాదిస్తున్నారు. వీరితో పాటు మరెందరినో స్ఫూర్తిగా తీసుకుని ఆకాశమే హద్దుగా ఎదగండి" అని సీఎం రేవంత్ ఉద్బోధించారు.

**గత ప్రభుత్వంలో వసతి గృహాలంటే ఫంక్షన్‌హాళ్లు, రైసు మిల్లులే: భట్టి**

"బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం కృషి చేశామంటూ గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంది.. పదుల సంఖ్యలో సంక్షేమ గృహాలను ప్రారంభించామంటూ ఘనంగా ప్రకటించింది. సంక్షేమ వసతిగృహాలను ఫంక్షన్ హాళ్లు, రైసు మిల్లులు, మూతపడిన ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేశారు. మేం రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి రూ.40,232 కోట్లు కేటాయించాం. ఇవేమీ గత పాలకులకు అర్థం కావు. రూ.7.5 లక్షల కోట్ల అప్పులు చేయడమే వారికి తెలుసు" అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య, వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు జి.వినోద్, కాలె యాదయ్య, వంశీకృష్ణ, మందుల సామేల్, నాగరాజు, కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, విప్ అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి(ఎస్సీ అభివృద్ధి) ఎన్.శ్రీధర్, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు సీజేగా జస్టిస్ ఎ.కె.సింగ్

- మొదటి పేజి తరువాయి

కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. కొలీజియం ఈ నెల 26న నిర్వహించిన తొలి సమావేశంలోనే మొత్తం 34 మంది న్యాయమూర్తులపై నిర్ణయం తీసుకొంది. జస్టిస్ అపరేష్ కుమార్ మాతృ హైకోర్టు ఝార?ండ్. తెలంగాణ హైకోర్టు పూర్వ సీజే జస్టిస్ ఆలోక్ అరాధే ఈ ఏడాది జనవరిలో బాంబే హైకోర్టుకు బదిలీ కావడంతో ఆ స్థానాన్ని జస్టిస్ అపరేష్ కుమార్‌తో భర్తీ చేయనున్నారు. 1965 జులై 7న డాక్టర్ రామ్‌గోపాల్‌సింగ్, డాక్టర్ శ్రద్ధాసింగ్ దంపతుల కుమారుడు జస్టిస్ అపరేష్ కుమార్. ఆయన కుటుంబంలోని పలువురు న్యాయవ్యవస్థలో పనిచేసిన వారే. ఆయన తల్లి వైపు ముత్తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు 6వ ప్రధాన న్యాయమూర్తిగా... తాత శంభూప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా... మామలు జస్టిస్ బిశ్వేశ్వర్‌ప్రసాద్ సింగ్ 2001-07 మధ్య, జస్టిస్ శివకీర్తిసింగ్ 2013-16 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా సేవలందించారు. జస్టిస్ అపరేష్ కుమార్ దిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, ఎల్ఎల్‌బీ డిగ్రీ తీసుకున్నారు. 1990లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొని 2000 వరకు పట్నా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2001 నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకూ ఝార?ండ్ హైకోర్టులో న్యాయవాద వృత్తిని కొనసాగించారు. రాజ్యాంగం, సివిల్, క్రిమినల్, సర్వీస్, ఆర్బిట్రేషన్, లేబర్ కేసుల్లో న్యాయవాదిగా విశేషానుభవం గడించారు. 2012 జనవరి 24న ఝార?ండ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2014 జనవరి 16న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2022 డిసెంబరు 20 నుంచి 2023 ఫిబ్రవరి 19 వరకు ఝార?ండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. 2023 ఏప్రిల్ 17న పదోన్నతిపై త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఇప్పుడు తెలంగాణ హైకోర్టు సీజేగా రానున్నారు.

**జస్టిస్ రామచంద్రరావు తండ్రి, తాత కూడా న్యాయమూర్తులే**

ఝార?ండ్ హైకోర్టు సీజే జస్టిస్ ఎం.ఎస్.రామచంద్రరావును త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పంపాలని కొలీజియం సిఫార్సు చేసింది. 1966 ఆగస్టు 7న హైదరాబాద్‌లో జన్మించిన జస్టిస్ రామచంద్రరావు 1989లో ఉస్మానియా నుంచి ఎల్ఎల్‌బీ డిగ్రీ పొందారు. అదే సంవత్సరం న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. 1991లో యూకేలోని కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్ఎం పట్టా అందుకున్నారు. 2012 జూన్ 29న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2013 డిసెంబరు 4న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2021 ఆగస్టు 31న తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2021 అక్టోబరు 12న పంజాబ్-హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. అక్కడి నుంచి పదోన్నతిపై 2023 మే 30న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. తర్వాత బదిలీపై 2024 సెప్టెంబరు 25న ఝార?ండ్ సీజేగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు త్రిపుర సీజేగా బదిలీ చేస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. జస్టిస్ రామచంద్రరావు తండ్రి జస్టిస్ ఎం.ఎస్.జగన్నాథరావు 1997-2000 మధ్యలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, లా కమిషన్ ఛైర్మన్‌గా సేవలందించారు. తాత జస్టిస్ ఎం.ఎస్. రామచంద్రరావు 1960 నుంచి 1961 వరకు ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు.

# ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన కేంద్రం

దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్‌పీ) పెంచుతూ బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) ఈ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

పెంచిన ధరల ప్రకారం, సాధారణ రకం వరి ధాన్యం కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 69 పెరిగి రూ. 2,369కి చేరింది. అదే విధంగా 'ఏ' గ్రేడ్ రకం వరి ధాన్యం ధర క్వింటాల్‌కు రూ. 2,389గా నిర్ధారించారు. ఈసారి అత్యధికంగా నైజర్‌సీడ్ (ఒడిసలు) ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ. 820 పెరిగింది. ఆ తర్వాతి స్థానాల్లో రాగి (రూ. 596), పత్తి (రూ. 589), నువ్వులు (రూ. 579) ఉన్నాయి. మొక్కజొన్న ఎంఎస్‌పీ రూ. 2,225 నుంచి రూ. 2,400కు పెరిగింది.

నూనెగింజల విషయానికొస్తే, వేరుశనగపై రూ. 480, పొద్దుతిరుగుడు విత్తనాలపై రూ. 441, సోయాబీన్‌పై రూ. 436 చొప్పున మద్దతు ధరను పెంచారు. పప్పుధాన్యాలలో కంది మద్దతు ధర రూ. 450, పెసరపప్పు రూ. 86 పెరగ్గా, మినుములకు రూ. 400 అదనంగా లభించనుంది.

రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయ రంగంలో ఇబ్బందులను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుందని తెలుస్తోంది. జూన్‌లో ప్రారంభమయ్యే రుతుపవనాల సాగు సీజన్‌కు ముందే ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. ఇది రైతులు ఏ పంటలు వేయాలనే విషయంలో నిర్ణయం తీసుకోవడానికి దోహదపడుతుంది. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పటికీ, రైతులకు కనీస గిట్టుబాటు ధర లభించేలా ఎంఎస్‌పీ భరోసా కల్పిస్తుంది.

**వడ్డీ రాయితీ పథకం కొనసాగింపు**

కనీస మద్దతు ధరల పెంపుతో పాటు, సవరించిన వడ్డీ రాయితీ పథకాన్ని 2025-26 ఆర్థిక సంవత్సరానికి కూడా కొనసాగించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ పథకం కింద రైతులకు ఇచ్చే స్వల్పకాలిక రుణాలపై ప్రస్తుతం ఉన్న 1.5% వడ్డీ రాయితీ యథాతథంగా కొనసాగుతుంది.కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) ద్వారా రైతులకు సులభంగా రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

## ఏపీలో పూర్తిగా విస్తరించిన నైరుతి రుతుపవనాలు

ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఎంతో ఉపశమ నం కలిగిస్తూ నైరుతి రుతుపవనాలు రాష్ట్ర మంతటా విస్తరించాయి. ఎండల తీవ్రతతో అల్లాడుతున్న జనాలకు చల్లని కబురు అందిస్తూ, వ్యవసాయ రంగానికి కొత్త ఆశలు రేకెత్తిస్తూ

ఈ పవనాలు రాష్ట్రమంతటా ఆవరించాయి. మే 26న రాయలసీమలోకి ప్రవేశించిన నైరుతి, ఈరోజు (మే 28) నాటికి ఆంధ్రప్రదేశ్ మొత్తం విస్తరించినట్టు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారికంగా వెల్లడించింది. సాధారణంగా జూన్ 4వ తేదీ ప్రాంతంలో రాష్ట్రంలోకి ప్రవేశించే రుతుపవనాలు ఈసారి తొమ్మిది రోజులు ముందుగానే పలకరించడం విశేషం. 2009 సంవత్సరం తర్వాత ఇంత త్వరగా రుతుపవనాలు రావడం ఇదే తొలిసారని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అరేబియా సముద్రంలోని వాతావరణ పరిణామాలు, భూమధ్యరేఖ మీదుగా వీస్తున్న గాలులు బలపడటమే ఈ ముందస్తు రుతుపవనాలకు కారణమని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) విశ్లేషిస్తోంది. దేశవ్యాప్తంగా కూడా 2025లో రుతుపవనాల కదలిక వేగంగా ఉందని అధికారులు తెలిపారు. ఈ సకాల వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు ఈ వర్షాలు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు వరి నారు నాటుతున్న చిత్రాలు సోషల్ మీడియాలో కనిపిస్తుండటం, వ్యవసాయ వర్గాల్లో నెలకొన్న కొత్త ఉత్సాహానికి నిదర్శనంగా నిలుస్తోంది. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## గాజాలో హమాస్‌కు మరో దెబ్బ:

హమాస్ సాయుధ బృందానికి చెందిన గాజా చీఫ్ ముహమ్మద్ సిన్వార్‌ను తమ సైన్యం హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు బుధవారం ప్రకటించారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ అయిన క్నెసెట్‌లో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. "మేము ముహమ్మద్ సిన్వార్‌ను మట్టుబెట్టాం" అని ఆయన స్పష్టం చేశారు.

ఈ నెల మే 14న ఇజ్రాయెల్ జరిపిన ఒక భారీ వైమానిక దాడిలో ముహమ్మద్ సిన్వార్ తీవ్రంగా గాయపడినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, ఆ దాడిలో అతను మరణించాడా లేదా అనే విషయాన్ని ఇజ్రాయెల్ రక్షణ దళాలు వెంటనే ధృవీకరించలేకపోయాయి. ఖాన్ యూనిస్‌లోని యూరోపియన్ హాస్పిటల్ కింద హమాస్ ఉపయోగించుకుంటున్న ఒక భూగర్భ కమాండ్ సెంటర్‌పై మే 14న ఇజ్రాయెల్ దళాలు కచ్చితమైన డ్రోన్ దాడి జరిపాయి. ఈ దాడిలోనే ముహమ్మద్ సిన్వార్ గాయపడినట్లు తెలిసింది.ముహమ్మద్ సిన్వార్, గాజాలో మిగిలి ఉన్న హమాస్ అగ్రశ్రేణి కమాండర్లలో ఒకరిగా భావిస్తున్నారు. ఇతను గత ఏడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్ సైన్యంతో జరిగిన ఘర్షణలో మరణించిన హమాస్ మాజీ చీఫ్ యాహ్యా సిన్వార్ సోదరుడు.యూరోపియన్ హాస్పిటల్ కింద ఉన్న సొరంగం ద్వారా హమాస్ స్థావరానికి దారితీస్తున్న దృశ్యాలతో కూడిన ఒక వీడియోను కూడా ఇజ్రాయెల్ సైన్యం గతంలో విడుదల చేసింది. ఈ రహస్య స్థావరం నుంచే హమాస్ కార్యకలాపాలు నిర్వహిస్తోందని ఇజ్రాయెల్ ఆరోపించింది.

## తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్రమంత్రి సీరియస్ వార్నింగ్!

- మొదటి పేజి తరువాయి

ఎవరైనా ప్రెస్ మీట్ పెట్టాలంటే కచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. ఈ నిబంధన తనతో సహా పార్టీలోని ప్రతి ఒక్కరికీ వర్తిస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ నాయకులు హుందాగా ప్రవర్తించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.

భారతీయ జనతా పార్టీ అంటే సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన బాధ్యత గల పార్టీ అని కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ప్రజలు పార్టీ కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారని, అలాంటి వారికి న్యాయం జరిగేలా నేతలు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా, అనవసర వివాదాలు సృష్టిస్తూ, వ్యక్తిగత దూషణలకు పాల్పడితే పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన మరోసారి హెచ్చరించారు. నేతలందరూ సమష్టిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కిషన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## రాజీవ్ యువవికాసం మంజూరు పత్రాల పంపిణీ పకడ్బందీగా జరగాలి

- మొదటి పేజి తరువాయి

చేయాలని సూచించారు. బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి బుధవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ పథకం ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగులకు రూ.6,250 కోట్లతో స్వయం ఉపాధి పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. నిజమైన లబ్ధిదారులకు మేలు జరిగేలా ఎంపికలు ఉండాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. దశలవారీగా జరిగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారుల శిక్షణ వ్యవహారాన్ని అధికారులే నిరంతరం పర్యవేక్షించాలని, బ్యాంకర్ల సమన్వయంతో పథకాన్ని సమర్థంగా అమలు చేయాలన్నారు. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల్లో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్, బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్, బీసీ సంక్షేమశాఖ కమిషనర్ బాల మాయాదేవి, మైనారిటీ సంక్షేమశాఖ కమిషనర్ యాస్మిన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## పని ప్రారంభించకుండా అంచనాలు పెంచడమే ప్రజాపాలన

- మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకమని బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. "శంకుస్థాపన చేసింది లేదు. తట్టెడు మట్టి ఎత్తింది లేదు. నిర్మాణ వ్యయాన్ని కోట్లకు కోట్లు పెంచడం కాంగ్రెస్ పార్టీకే చెల్లింది. 2024 జులై 24న ఆదిలాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రూ.80-100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తామని ప్రకటిస్తే..అదే సంవత్సరం అక్టోబరు 11న సీఎం రేవంత్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో రూ.125 కోట్లతో ఈ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ నెల రెండో వారంలో వివిధ జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు రూ.135- 150 కోట్లతో టెండర్లు ఖరారు చేశారు. ఈ నెల 27న 20 స్కూళ్ల నిర్మాణానికి రూ.4,000 కోట్లతో పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ జీవో96 జారీ చేశారు. అంటే ఏ పని మొదలు కాకుండానే ఒక్కో స్కూల్ అంచనాలను రూ.200 కోట్లకు పెంచారు" అని పేర్కొన్నారు.

## కోవర్టులను పంపించాలనుకుంటున్నారా... మీ ఆటలు సాగవు: చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

తాను ఇప్పుడు ఎవరినీ నమ్మడం లేదని స్పష్టం చేశారు. ప్రతి విషయాన్ని మనసులో అనుమానంతో ఆలోచిస్తే, కొందరు మన దగ్గరే ఉంటూ వారికి కోవర్టులుగా పనిచేస్తూ, వారి ప్రోత్సాహంతో ఇష్టానుసారంగా హత్య రాజకీయాలు చేస్తున్నారని అర్థమయిందన్నారు. మన చేతితో, మన వేలితో మన కన్ను పొడుచుకునేలా చేయడం ద్వారా రెండు పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీలో వీళ్లే ఒకరినొకరు చంపుకుంటున్నారని చెడ్డ పేరు తేవడం, వారి లక్ష్యాలను సులభంగా తొలగించడం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది నేరస్తులు చేసే మాయ అని చెబుతూ, నేరస్తులు ఇకనైనా జాగ్రత్తగా ఉండాలని, తన దగ్గర వారి ఆటలు సాగనివ్వనని హెచ్చరించారు.కోవర్టులను మన దగ్గరికి పంపి, వారి ద్వారా మీ అజెండా నెరవేర్చుకోవాలనుకుంటే అది సాధ్యం కాదని ఆయన తేల్చి చెప్పారు. పార్టీలోకి వలస పక్షులు వస్తుంటాయి, పోతుంటాయి, కానీ నిజమైన కార్యకర్త శాశ్వతంగా ఉంటాడని చంద్రబాబు నాయుడు అన్నారు. కార్యకర్తలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా కలెక్టర్ సతీమణి కాన్పు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 28,**పాల్వంచలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. చాలకాలంగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లోనే పరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్ సతీమణి. ప్రభుత్వ వైద్యం పై నమ్మకం పెంచిన కలెక్టర్.

## ప్రజలకు ముందుగా న్యాయం చేయండి.

- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి గ్రామ సభలు పెట్టండి.
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య డిమాండ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 28,**సింగరేణి అధికారులకు బొగ్గు ఉత్పత్తి లాభాల వాటా గురించి తప్ప ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు సింగరేణి అధికారులకు లేదా అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య అన్నారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరాణి ప్రభావం వల్ల రాజుపేట, విటల్ రావు నగర్, గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఓసి విస్తీర్ణ చేసుకోడానికి తమకేమి అభ్యంతరం లేదని ఆయన అన్నారు. కనీసం ప్రజలతో మాట్లాడకుండా ప్రజలకు న్యాయం చేయకుండా హడావుడిగా గ్రామ సభలు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలకు న్యాయం చేసిన తర్వాత మాత్రమే గ్రామ సభలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజుపేట విట్టల్ రావు నగర్ గ్రామాలకు సుమారు 35 మీటర్ల దూరంలోనే ఈ పనులు కొనసాగుతున్నాయని ఇవి కొనసాగితే ఈ ప్రాంత ప్రజలు అక్కడ నివసించే పరిస్థితి ఉండదని, ఇప్పటికే దుమ్ము, దూళి ఇండ్ల మీద పడి ప్రజలు అనేక అనారోగ్యం సమస్యలతో గుండె పోటులతో చనిపోతున్నారని ఈ విషయాన్ని అనేకసార్లు సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోలేదన్నారు. సింగరేణి బాంబు బ్లాస్టింగ్ జరిగితే ఇంట్లో ఉండే పరిస్థితి లేదని ఇప్పటికే ఇల్లులు బీటలువాలి కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని ఇంకా దగ్గరకు వస్తే ఇంట్లో ప్రజలు నివసించే పరిస్థితి లేదనీ రాజపేట, విటల్ రావు నగర్ గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి న్యాయం చేసి సింగరేణి బొగ్గును తీస్తే ఎవరికి ఇబ్బంది లేదని వారు అన్నారు. మణుగూరు ఓసి విస్తరణ కోసం ఆనాడు సింగరేణి అధికారులకు అన్ని విధాలుగా అండగా నిలిచామని ,మల్లేపల్లి, ఎగ్గడి గూడెం,పద్మగూడం గ్రామాల ప్రజలకు ఒప్పించి ఆనాడు ఓసి విస్తరణ సహకరించామని ఆయన గుర్తు చేశారు.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించాలని రాజపేట, విటల్ రావు నగర్ గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మాజీ సర్పంచ్ బాడిష సతీష్, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, నెమళ్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్క లక్క ఏటికొప్పాక బొమ్మల తయారీ శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం మరియు ఉత్పత్తి యూనిట్ ప్రారంభోత్సవం




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి : ( రవికుమార్ ) మే 28 :** సెయింట్ పీటర్స్ హై స్కూల్ ప్రాంగణంలో, ఆరు నెలలపాటు చెక్క లక్క బొమ్మలు( ఏటికొప్పాక) తయారీపై శిక్షణ పొందిన 30 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. వేదాంత సంస్థ- వి.జి.సి.బి పోర్ట్ వారి ఆధ్వర్యంలో సామాజిక బాధ్యత, ప్రాజెక్ట్ అలంకృత లో భాగంగా నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా, సంప్రదాయ కళకు ప్రోత్సాహం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.జి . గీతా శ్రీకాంత్, సామాజిక కార్యకర్త మరియు ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ %ఢ% ఇండస్ట్రీ ఫెడరేషన్ చైర్‌పర్సన్ హాజరై, ఉత్పత్తి యూనిట్ మరియు నూతన యంత్రాలను ప్రారంభించారు. ఆమె మహిళలకు మార్కెటింగ్ నైపుణ్యాలపై ప్రేరణ ఇచ్చి, స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతీ ఒక్క మహిళ వ్యాపారాలలో రాణించాలని ప్రభుత్వం అందించే పథకాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మహిళలు తయారు చేసిన కొన్ని బొమ్మలు కొనుగోలు చేయడం జరిగింది. శ్రీలక్ష్మి, వేదాంత సంస్థ, వి.జి. సి. బి పోర్ట్, సి.ఎస్.ఆర్ హెడ్, మాట్లాడుతూ శిక్షణ పూర్తిచేసిన మహిళలు ఈ అవకాశాన్ని వాడుకుని మంచి ప్రొడక్షన్ చేయాలని కోరారు. సంస్థ తరఫున మరిన్ని అవకాశాలను కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలు తయారు చేసిన చెక్క బొమ్మల వివరాలు, ధరలు, నమూనాలతో కూడిన ఉత్పత్తి కేటలాగ్ బుక్స్ ను ఆమె ఆవిష్కరించడం జరిగింది. అప్రో ప్రాజెక్టు మేనేజర్ కే. విజయ భాస్కర్, మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు వచ్చిన అతిధుల ద్వారా అందించడం జరిగింది అని శిక్షణ పొందిన వారు మంచి ఉత్పత్తులు తయారు చేసి వాటిని మార్కెటింగ్ చేసి ప్రతిఒక్కరు ఉపాధి పొందాలని కోరారు.ఈ కార్యక్రమానికి సీనియర్ ఆర్టిసన్, ఏటికొప్పాక ట్రైనర్ ముప్పన శ్రీనివాసు, కోవె సంస్థ ఏ.పీ జాయింట్ సెక్రటరీ జయలక్ష్మి, అప్రో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వై. అశోక్ కుమార్, మొబిలైజర్లు ఆశా, అనిల్ లు పాల్గొన్నారు.

# జ్యువెలరీ షాప్ దొంగను పట్టుకున్న పోలీసులు.

- ప్రత్యేకంగా అభినందించి రివార్డ్ అందించిన డి.ఎస్.పి. రవీందర్ రెడ్డి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ మణుగూరు ప్రతినిధి, (సాయి కౌశిక్),మే 28,** మణుగూరు పట్టణంలో గత కొద్ది రోజుల క్రితం శ్రీవారి జువెలరీ అనే షాపులో దొంగతనం జరగా అందుకు సంబంధించి కేసు నమోదు చేసిన పోలీసు అధికారులు దర్యాప్తు చేపట్టగా ఎట్టకేలకు దొంగని పట్టుకున్నారు అందుకు సంబంధించి మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు మెయిన్ రోడ్ నందు గల శ్రీవారి జువెలర్స్ షాపులో ఒక్కరు మాత్రమే ఉండడం గమనించి ఒక వ్యక్తి మాస్క్ వేసుకొని షాపు లోపలికి వెళ్లి షాప్ లో పనిచేస్తున్న ఆమెతో మాటల్లో పెట్టి షాపులో నుండి బంగారు ఆభరణాలు సుమారు 132 గ్రాములు గల బాక్స్ ను దొంగిలించారు. షాపు యజమాని దేవతా శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం డిఎస్పి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో ఇంచార్జ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రసాద్ సిసిఎస్ ఎస్ఐ రామారావు మూడు బృందాలుగా ఏర్పడి నిందితుని కోసం సీసీటీవీ ఫుటేజీ, లాడ్జిలు వెతకడం ప్రారంభించారు.

ఈ క్రమంలో నిన్న అనగా 27 వ తేదీన ఎస్ఐ ప్రసాద్ తన సిబ్బంది రామారావు, కొర్ర బాలులతో హనుమాన్ టెంపుల్ దగ్గర్లో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి పోలీసు వారిని చూసి భయపడి పారిపోవుటకు ప్రయత్నించగా అతనిని వెంబడించి, పట్టుకొని విచారించగా తన పేరు గొర్రెల సత్యనారాయణ తను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆకివీడు, భీమవరం జిల్లా కు చెందిన వాడని చెప్పి తాను మణుగూరు శ్రీవారి జువెలరీ షాప్ లో చేసిన దొంగతనం ఒప్పుకొని అందులో నుండి తీసిన బంగారం చైన్లు -6 నల్లపూసల గొలుసు-1 బేబీ రింగ్స్ 5 సుమారు 132 గ్రాముల బరువు గల వాటిని తీసి చూపించినాడు, అంతేగాక తాను అంతకుముందు వరంగల్ సాయి గణేష్ జువెలరీ షాపులో దొంగతనం చేసిన చిన్న చిన్న బంగారం చెవి కమ్మలు 20 జతలు సుమారు 30 గ్రాములు కూడా చూపించినాడు.

గొర్రెల సత్యనారాయణ సుమారు 35 పైగా రెండు రాష్ట్రాలలో బంగారు షాపులలో దొంగతనం కేసులు నమోదు అవ్వడం జరిగిందనీ మణుగూరు, వరంగల్ తో పాటు తిరుపతి, కర్నూల్ ప్రాంతాలలో దొంగతనాలు చేసినట్టు నేరాలు ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు.అనంతరం నిందితున్ని మణుగూరు కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుందనీ ఈ కేసును ఛేదించిన ఇంచార్జ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రసాద్, సిసిఎస్ ఎస్ఐ రామారావు సిబ్బంది రామారావు, బాలు సిసిఎస్ సిబ్బంది వెంకట్ నారాయణ, విజయ్ లను డిఎస్పి రవీందర్ రెడ్డి అభినందించి రివార్డ్ లను అందించారు.

## భద్రాచలంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్ ),మే 28,**భద్రాచలంలో కూనవరం రోడ్డులో స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా వారి విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్,అరికెల తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, బండారు నాగేశ్వరరావు, రాజశేఖర్, పుల్లగిరి నాగేంద్ర, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకట్,తోట నరేష్, జమిర్ తదితరులు పాల్గొన్నారు...

## జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య.



– దాడులను ఖండించిన జర్నలిస్టుల ఐక్యవేదిక..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 28,**గత కొంతకాలంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ భద్రాచలం జర్నలిస్టులు అత్యవసర సమావేశం జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ హరిత టూరిజం హోటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాత్రికేయులు పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ జరుగుతున్న పరిణామాలపై కథనాలు ప్రచురించిన పాత్రికేయులపై అనేక రకాల బెదిరింపులు, దాడులు చేయడం, కేసులు పెట్టడం సమంజసం కాదని, అధికారులైన, అనధికారులైన ఖండించాల్సిన విషయమేనని, సమస్య పాత్రికేయుని దృష్టికి వస్తే తప్పకుండా వార్త ప్రచురించే హక్కు ఉంటుందని దానిపై వివరణ ఇవ్వకుండా వింత పోకడలు పోవడం ఎవరికీ శ్రేయస్కరం కాదని ఆయన అన్నారు.

సీనియర్ పాత్రికేయులు, మోబగాపు ఆనంద్ మాట్లాడుతూ...మీడియా హక్కులను అడ్డుకునే అధికారం ఎవ్వరికీ లేదని,అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోమని,మీడియా ఐక్యత కోసం అందరూ కలిసి కట్టుగా వెళ్లాలన కొందరు అధికారుల వైఖరి పై ఉన్నతాధికారులకు వినతిపత్రం అందచేయాలని,సమస్యను సామరస్యంగా సాధించుకోవాలని కోరారు.

సీనియర్ రిపోర్టర్ తమ్మల రాజేష్ మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయ రంగంకి ఒక విశిష్టమైన ప్రాముఖ్యత ఉందని అది తెలియకుండా కొంతమంది రిపోర్టర్లను ఇబ్బందులకు గురి చేయడం వారిపై కేసులు పెట్టడం ఎట్టి పరిస్థితుల్లో భావ్యమైన పద్ధతి కాదని ఆయన అన్నారు.

ఎలక్ట్రాన్ మీడియా రిపోర్టర్ చెట్టి జస్వంత్ మాట్లాడుతూ వ్యవస్థలో అధికారులపై ఆరోపణ చేస్తే వివరణ ఇచ్చుకోవాలి కానీ పాత్రికేయులను బెదిరించే విధంగా కేసులు పెట్టడం వ్యక్తిగత జీవితాలను ప్రశ్నించే విధంగా నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ విషయంపై జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, ఎస్సీ కమిషన్, హైకోర్టులో ఫిర్యాదులు చేస్తామని, ఆయన అన్నారు. సీనియర్ పాత్రికేయులు తోట మల్ల బాలయోగి మాట్లాడుతూ పాత్రికేయులపై కేసులు పెట్టడం సమంజసం కాదని, మరోసారి ఇటువంటి సంఘటన జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీనియర్ పాత్రికేయులు కుప్పాల నాగరాజు, పండా ఆనంద్ లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ అనేక ప్రజా సమస్యలపై తమ పేపర్లలో టీవీలలో ప్రచురిస్తూ సమస్యలను ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్న పాత్రికేయులపై కేసులు పెట్టడం పాత్రికేయ రంగాన్నే అవమానించడం అవుతుందని, ప్రభుత్వం, అధికారులు జర్నలిస్టులతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉండగా నేడు అందుకు విరుద్ధంగా కొంతమంది ఇబ్బంది పెడుతున్నారనే వార్తలు రావడం మంచి పరిణామం కాదని, మరోసారి ఇటువంటి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా వారిపై ఉందన్నారు.

సీనియర్ పాత్రికేయులు పిల్లిరాజు,తోకల నాగేశ్వరరావు,పోకల శ్రీనివాస్, మా మురళి, రేపాక రామారావు, , సంతోష్ , రామాచారి, బాల కిరణ్ భూక్య రంజిత్ , సాయి కౌశిక్ లు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడిని పెట్టే కేసులను ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలని, తప్పు జరిగితే సరిదిద్దుకోవాల్సింది పోయి ఎదురు దాడి చేయడం మూర?త్వమని, అన్నారు

ఈ సమావేశానికి భద్రాచలంతో పాటు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.

సమావేశంలో పలువురు జర్నలిస్టులు తమ సమస్యలను స్పష్టంగా వ్యక్తపరిచారు. వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించుతూ, జర్నలిస్టుల ఐక్యత, రక్షణ, గౌరవం, భద్రత చాలా అవసరమని హితవు పలికారు.

జర్నలిస్టులపై పెట్టబడుతున్న అక్రమ కేసులపై వ్యతిరేకంగా తీర్మానం చేయగా,

ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులతో పాటు వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన

## అడవిబిడ్డ మంత్రి సీతక్క.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 28,**కరకగూడెం మండలంలో ఇటీవల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ద్వితీయ పుత్రుడి వివాహం జరిగింది.. వారి స్వగృహానికి చేరుకొని నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు అందించి నిండు నూరేళ్లు పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో జీవించాలనీ మనసారా ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క.

ఈ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తన తోబుట్టు తో సమానమైన నా ఆడపడుచు అని మంత్రి సీతక్క కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కుటుంబ సభ్యులు, యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

### మదన్ లాల్ చిత్ర పటానికి నివాళు లర్పించిన భద్రాచలం బి ఆర్ ఎస్ పార్టీ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 28,**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ మృతి పట్ల భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది..

అంబేద్కర్ సెంటర్లోని ఆఫీస్ వద్ద మదన్ లాల్ చిత్రపటాని కి పూలమాలవేసి నివాళులర్పించారు...

ఈ సందర్భంగా పార్టీకి ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.. దీనివల్ల అర్పించిన వారిలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్ర రావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, రావూరి రవి కిరణ్,చిట్టి మల్ల అనిల్ కుమార్,సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, మహిళా విభాగం నాయకులు రవికుమారి, ప్రియాంక, యువజన విభాగం నాయకులు కొల్లిపాక శివ,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

## మునుకుంట్ల వారి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం.

**సి కె న్యూస్. మండలం ప్రతినిధి బాలరాజు మే 28.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన మునుకుట్ల వెంకటేశం నాగరాజు వారి కుమార్తెకు మిన్నీ, కుమారుడు రిక్కు కు నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి వచ్చిన బంధువులకు గ్రామ పెద్దలకు స్నేహితులకు అభిమానులకు మిన్నీ, రిక్కు లా తాతగారు నాయనమ్మ మునుకుంట్ల నరసింహ సుశీల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.



# శ్రీనివాస ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మే 28 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో బుధవారం నాడు శ్రీనివాస ఫెర్టిలైజర్ షాపును మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు

ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్స్ ను మరియు ఎరువుల నిలువలనున బుక్ లను పరిశీలించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లాలో రైతులకు ఎరువులు విత్తనాలు పురుగుమందులు సకాలంలో నాణ్యమై అందే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాలను నియంత్రణలో భాగంగా వ్యవసాయ ,పోలీస్ శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాల షురూ చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు ఎరువులు, పురుగుమందుల షాపుల యజమానులు ఎక్స్పైరి డేట్ లోపు అమ్మాలని, నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం ద్వారా సూచించిన నాణ్యమైన పత్తి విత్తనాలు ఉపయోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అవసరానికి అనుగుణంగా పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు సూచించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపాలని నిరంతర తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించడం జరిగింది అన్నారు, నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని సూచించారు.

జిల్లావ్యాప్తంగా యూరియా 8,115 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 745 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 2,738మెట్రిక్ టన్నులు, పొటాష్ 450మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్పేట్ 280మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 12326 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు

అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు.

ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు, అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జనరల్ బాడీ సమావేశం.

- మత్స్యశాఖ సంఘం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలి.
- అంబటి వెంకటేశం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 28.** మండల పరిధిలోని వేములకొండ గ్రామంలోని గ్రామపంచాయతీలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని డిఎఫ్ఓ అధికారి రాజారాం సమక్షంలో బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు అంబటి వెంకటేశం మాట్లాడుతూ చెరువులో చేపలు పట్టడానికి జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగిందని ఈ సమావేశంలో పూర్తిస్థాయిలో సభ్యులందరూ హాజరై మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకే చేపలు పట్టడానికి తీర్మానం చేశామని తెలిపారు మా సంఘం సభ్యులందరి కోరిక మేరకు జిల్లా కలెక్టర్ చెరువులో చేపలు పట్టడానికి అనుమతి ఇవ్వాలని వారు కోరారు వేములకొండ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధి చెందాలంటే సొసైటీ

ఎన్నికలు జరిగితే గ్రూపులు లేకుండా అందరం కలిసికట్టుగా ముందుకు పోయి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ప్రభుత్వం అధికారులు స్పందించి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు త్వరగా జరిపించాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అంబటి యాదగిరి పూస లక్ష్మయ్య దీటి నరసింహులు గంగదారి శ్రీను అంబటి సతీష్ మల్లమ్మ భాగ్యలక్ష్మి శ్రీను సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీ ప్రాంతాల్లో విలేకరులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.

- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పినపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 28:** షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఎన్నో దశాబ్దాలుగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా సేవలందిస్తూ ప్రజల సమస్యలను వెలికి తీసే విలేకరుల పరిస్థితి దయనీయంగా మారిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

బుధవారం పినపాక మండలంలోని బయ్యారం క్రాస్ రోడ్‌లో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ "జర్నలిస్టులు నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై ఉంటారు. అయినప్పటికీ వారికి కనీస అవసరాలు, ఉనికికి అవసరమైన సౌకర్యాల్లేవు. ముఖ్యంగా షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హులైన విలేకరులకు ఇళ్ల స్థలాలను ప్రభుత్వం కేటాయించాలి. వీరి జీవన భద్రత కోసం యూనియన్ పోరాడుతుంది," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలకు చెందిన విలేకరులకు సభ్యత్వ ధ్రువపత్రాలు అందజేశారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పూదోట సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు చిర్రా శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు డి. రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి శీరపు సాయిసంపత్ రెడ్డి, జిల్లా ఈసీ మెంబర్ పుష్ప గిరి, టిడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకులు తూనాటి నరసింహారావు, వెంకటరమణ, గుండు నరసింహమూర్తి పాల్గొన్నారు.అలాగే, సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కొంపెల్లి సంతోష్, కార్యదర్శి రాజశేఖర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత జోష్‌గా మార్చారు.ఈ సందర్భాన్ని ఉపయోగించుకుని విలేకరుల సంక్షేమానికి అంకితమైన టి డబ్ల్యూ జె ఎఫ్ అనేక అంశాలను ప్రస్తావించి, ఏజెన్సీ ప్రాంతాల్లో మీడియా వర్గాలకు రావలసిన గుర్తింపుపై ప్రభుత్వాన్ని కోరింది. కార్యక్రమం నూతన శక్తిని, ఉత్తేజాన్ని అందించినదిగా పాల్గొన్న జర్నలిస్టులు అభిప్రాయపడారు.

# 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచిన కేంద్రం ప్రభుత్వం.

- బిజెపి పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మంద నరసింహ ముదిరాజ్ సంగం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 28.** మంద నరసింహ మీడియాతో మాట్లాడుతూ

14 ఖరీఫ్ పంటలకు కనీసం మద్దతు ధర,

వరి క్వింటాల్‌కు రూ. 69 పెంపు.

జొన్నలు రూ. 328,

సజ్జలు రూ. 150 పెంపు.

రాగులు రూ. 596,.

వేరుశెనగ రూ. 480 పెంపు.

మొక్కజొన్న రూ. 175.

కందిపప్పు రూ. 450 పెంపు.

పెసర్లు రూ. 86.

మినుములు రూ. 400 పెంపు.

పొద్దుతిరుగుడు రూ. 441.

సోయాబీన్ రూ. 436.

కుసుములు రూ. 579.

ఒలిసెలు రూ. 820 పెంపు.

బిపత్తి క్వింటాల్‌కు రూ. 589 పెంచిన కేంద్రం... ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# గోరక్షణ చట్టం అమలుకు వినతి పత్రం అందజేసిన, బీజేవైఎం విశ్వహిందూ నాయకులు





**మే 28 ( సీ కే న్యూస్) చేగుంట:** లిగో రక్షణ చట్టం అమలు చేయాలని వినీతిపత్రం అందజేసిన చేగుంట మండల నాయకులు.బీజేవైఎం. విశ్వహిందూ పర్శత్. బజరంగ్ దళ్. బీజేపీ.గోరక్షణ చట్టం అనేది భారతదేశంలో గోవులను రక్షించడం మరియు వాటి సంక్షేమాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్న చట్టం ఈ చట్టం వివిధ రాష్ట్రాలలో వివిధ రూపాలలో అమలు చేయబడింది గోవులను హింస నుండి రక్షించడం గోవులను అక్రమంగా రవాణా చేయడం మరియు వధించడం నిషేధించడం, గోవుల జీవితాలను రక్షించడం గోవుల పట్ల కరుణ మరియు సహానుభూతిని పెంపొందించడం, గోవుల సంరక్షణ, చట్టం అమలు పకడ్బందీగా అమలు చేయాలని, చేగుంట ఎమ్మార్వో, కు మరియు, చేగుంట, ఎస్సై చైతన్యకుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో, రాష్ట్రఓ ఓబిసి సెల్ మెంబర్, కర్ణం గణేష్ రవికుమార్, అసెంబ్లీ కన్వీనర్ గోవింద్, బిజెపి మండల ఉపాధ్యక్షులు సాయిబాబా,

విశ్వవిందు కండ, సోమ సురేష్, మాజీ అధ్యక్షులు భూపాల్, బీజేవైఎం, మండల అధ్యక్షులు, చంద్రశేఖర్ గౌడ్, మీడియా ఇంచార్జ్ నాగరాజు, హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు,ం

# ఘనంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పలాభిషేకం.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 28.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల కిసాన్ మోర్చా, మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు పండించే పంటల పైన మద్దతు ధర ప్రకటించినందుకుగాను గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారికి వలిగొండ మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ గారు, బందారపు లింగస్వామి గారు, బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాది రెడ్డి , రాచకొండ కృష్ణ , మంద నరసింహ ముదిరాజ్,కందుల తానేష గౌడ్, వలిగొండ మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కట్ట దానయ్య,వలిగొండ మండల బిజెపి నాయకులు మైసొల్ల రామ నర్సు, బచ్చుశ్రీనివాస్, లోడే లింగస్వామి గౌడ్, గంగాధర్ దయాకర్, పెన్నింటి నరేందర్ రెడ్డి, బొడిగెఆనంద్, రాధారపు మల్లేశం, బై రు మల్లేశం, మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, బుంగమట్ల మహేష్, అప్పి శెట్టి సంతోష్, కీర్తి వెంకటేశం, అమానగంటి శివకుమార్, జంగయ్య, రమేష్, శ్రీధర్ , రైతులు, తదితర కార్యకర్త బంధువులు పాల్గొన్నారు.

# 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచిన కేంద్రం ప్రభుత్వం నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు .

బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కట్ పల్లి గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 28.** మీడియాతో మాట్లాడుతూ

14 ఖరీఫ్ పంటలకు కనీసం మద్దతు ధర,

వరి క్వింటాల్‌కు రూ. 69 పెంపు.

జొన్నలు రూ. 328,

సజ్జలు రూ. 150 పెంపు.

రాగులు రూ. 596,.

వేరుశెనగ రూ. 480 పెంపు.

మొక్కజొన్న రూ. 175.

కందిపప్పు రూ. 450 పెంపు.

పెసర్లు రూ. 86.

మినుములు రూ. 400 పెంపు.

పొద్దుతిరుగుడు రూ. 441.

సోయాబీన్ రూ. 436.

కుసుములు రూ. 579.

ఒలిసెలు రూ. 820 పెంపు.

బిపత్తి క్వింటాల్‌కు రూ. 589 పెంచిన కేంద్రం... ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# దేవుడు కలిపిన మీ జంటకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వారు, సాగర్



**మే 28 (సీ కే న్యూస్) చేగుంట:** అక్క బావకు, పెళ్ళి రోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారు, సాగర్, అమ్మ నాన్న బాలమణి బిక్షపతి, మీ పెళ్లి రోజు శుభాకాంక్షలు మీ జీవితంలో ప్రేమ సంతోషం మరియు అనందంతో నిండుగా ఉండాలి, మీ ఇద్దరు ఎల్లపుడు, నిండు నూరేళు ఆయు ఆరోగ్యాలతో సిరిసంపదలతో జీవించాలని భగవంతున్ని కోరుకుంటున్నాను, మీకు మరొకసారి 5 వార్షిక పెళ్లిరోజు శుభాకాంక్షలు, తెలియజేస్తున్నా వారు అమ్మ నాన్న సాగర్ బంధుమిత్రులు,

# మానవత్వం చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్.

ప్యాసింజర్ పోగొట్టుకున్న 1 లక్ష రూ" డిపోలో అప్పగించిన మహేష్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 28,** మణుగూరు డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్న ఇల్లటూరి మహేష్ మంగళవారం మణుగూరు నుండి అమలాపురం డ్యూటీకి వెళ్లి తిరిగి మణుగూరు డిపో కి బయలుదేరి వస్తున్న క్రమంలో బస్సులో ప్రయాణిస్తున్న అశ్వరావుపేటకు చెందిన ప్యాసింజర్ లక్ష రూపాయలు నగదు ఉన్నటువంటి పర్సు బస్సులో పడిపోవడంతో, ఈ విషయాన్ని బాధితుడు ఆర్టీసీ అధికారులకు తెలియజేయడంతో మహేష్ బస్సులో తనిఖీ చేయగా దొరికిన పర్సును గమనించిన డ్రైవర్ మహేష్ దానిలో లక్ష రూపాయలు నగదు ఉండడంతో వాటిని మణుగూరు డిపోసెక్యూరిటీ అధికారులకు అప్పగించాడు. బుధవారం ఉదయం బాధితుడికి లక్ష రూపాయలు అందజేసిన ఆర్టీసీ అధికారులు. పోగొట్టుకున్న లక్ష రూపాయలను తిరిగి ప్యాసింజర్ కు అందజేసిన డ్రైవర్ మహేష్ ని, ప్యాసింజర్, మరియు ఆర్టీసీ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు.....

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ప్రతిష్టాత్మక పథకాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -28 :**జిల్లాలో నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.

బుధవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై డిఆర్వో ఏ. పద్మశ్రీ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటుకు సిద్దం చేయాలని అన్నారు.

గ్రామీణ అభివృద్ధి శాఖ ఏర్పాటు చేసే స్టాల్ లో ఇందిరా డెయిరీ వివరాలను తెలియజేయాలని అన్నారు. సంక్షేమ శాఖ పరిధిలో ఏర్పాటు చేసే స్టాల్ లో ఇందిరా సౌర గిరి జల వికాసం, రాజీవ్ యువ వికాసం పథకాలను వివరించాలని అన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు మినెట్ టు మినెట్ కార్యక్రమ ప్రణాళిక ప్రకారం సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్దం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు.

వేడుకల వద్ద వైద్య బృందాలచే వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

వేడుకలకు ఆహ్వాన పత్రికలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందిగా చేయాలని అన్నారు.

అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. రాష్ట్ర అవతరణ పోరాటాల సందేశం ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు జరగాలని అన్నారు. 25 నిమిషాలు పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగేలా చూడాలని అన్నారు.

అవతరణ వేడుకలకు పబ్లిక్ అడ్రస్ సిస్టం అర్బన్ తహసిల్దార్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాత్రికేయులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలని అన్నారు.

వానాకాలం దృష్టిలో ఉంచుకొని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డ్రైయిన్ లను క్లియరెన్స్ కోసం ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే క్లియర్ చేయాలని, ప్రజలకు ఫిర్యాదుల నమోదు కోసం కంట్రోల్ రూమ్ నెంబర్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లాను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా అధికారులు, పోలీసు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి.....

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- ఆలయ అభివృద్ధి కోసం 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలు మంజూరు
- స్వామి ఆశీస్సులతో ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు
- ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగా నంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రజలు ఆరాధ్య దైవంగా శ్రీ యోగా నంద లక్ష్మీ నరసింహ స్వామిని కొలుస్తున్నారని తెలిపారు. దేవాలయంలో ఉన్న ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని దేవాలయంలో నిత్య పూజ నిమిత్తం ఉంచి కళ్యాణ సమయంలో తీసుకొని వచ్చేవారని డిప్యూటీ సీఎం తెలిపారు.

శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆశీర్వాదంతో తన ఎన్నికల ప్రచారం ప్రారంభమయిందని, ఆ స్వామి వారి ఆశీస్సులతో నేడు ఆలయ అభివృద్ధికి 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలను ప్రభుత్వంచే మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. దేవాలయంకు కేటాయించిన అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఆలయ పునర్నిర్మాణం పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి కావాలని, స్వామి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ప్రార్థిస్తూ యాగం నిర్వహించామని అన్నారు.

వాతావరణ శాఖ సూచనల ప్రకారం వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని తెలుపగా అధికారులు కొంత ఆందోళన చెందినప్పటికీ, దేవుని కార్యక్రమానికి ఆటంకాలు ఆ స్వామి తొలగిస్తారని భావించామని, అదే విధంగా నేడు వర్షం లేదని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో ఋతుపవనాలు ముందస్తుగా వచ్చాయని తెలిపారు. ప్రజల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని అన్నారు .

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్లు, ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళలకు వడ్డి లేని రుణాలు, 22 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 12 వేల 500 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాలు చేపట్టామని అన్నారు.

రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా 12 వేల రూపాయలు పెంచి అమలు చేస్తున్నామని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద కూలీలకు 12 వేల రూపాయలు అందిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత జాబితా పారదర్శకంగా ఉండేవిధంగా చూసుకోవాలి...

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..
- జిల్లా కలెక్టర్ : ఆదర్శ్ సురభి

**పెబ్బేరు మే28 (సి కే న్యూస్)**మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం పెబ్బేరు తహసిల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లు,సీజనల్ వ్యాధులపై అప్రమత్తత, పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణపై సమీక్ష నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు అయిన వాటిని త్వరగా గ్రౌండింగ్ అయ్యే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత జాబితా పారదర్శకంగా ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు.పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణపై చర్చిస్తూ రోడ్డు విస్తరణలో తొలగించాల్సిన ఇంటి నిర్మాణ యజమానులకు నోటీస్ లు జారీ చేసి నిర్మాణాలు తొలగించాలని, రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.వర్షాకాలం ప్రారంభం అయినందున దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి ఫ్రైడే డ్రైడే, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు



అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అవగాహన కొరకు గోడ పత్రికలు, కరదీపికలు ముద్రించి పంచాలని సూచించారు. తహసిల్దార్ ఎస్.మురళి, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ రోజా తదితరులు పాల్గొన్నారు.

# పోచారం గ్రామంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం



**సి కె న్యూస్ ప్రతినిధి:** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశానుసారం మా ఇంటి మణిదీపం అనే ప్రోగ్రాం కార్యక్రమం కూసుమంచి మండలం, కూసుమంచి సెక్టార్, పోచారం గ్రామపంచాయతీ, వెంకట్రాంపురం గ్రామములో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జంపాల లక్ష్మీ ప్రసన్న నరేష్ దంపతులకు ఆడపిల్ల జన్మించడం వలన వారిదంపతులను,వారి కుటుంబ సభ్యులను, కూసుమంచి మండల డిప్యూటీ తహశీల్దార్ కరుణ శ్రీ , పీహెచ్సీ డాక్టర్. సాయి , ఎం ఎల్ హెచ్ పి అపర్ణ శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.. ఈ కార్యక్రమానికి హెల్త్ సిబ్బంది,హెల్త్ సూపర్వైజర్ కిరణ్ ,ఏఎన్ఎం జానకి దేవి,మంగమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్చల, అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి,సునీత,అనిత, ఉమా,ఆశా కార్యకర్త రమణ,వీరచక్రం, వివో స్వరూప మహిళలు,పెద్దలు పాల్గొన్నారు

# మహిళా సంఘాల ఉత్పత్తులకు ప్రణాళిక బద్ధంగా డిమాండ్ సృష్టించాలి.....







- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- జన సంచారం ఉన్న ప్రదేశాలలో మహిళా సంఘాల ఉత్పత్తులను ప్రదర్శించాలి
- నగరంలోని 4 మార్కెట్లలో కూడా మహిళా సంఘాలకు ప్రత్యేక సెంటర్ల ఏర్పాటు
- ఖమ్మం మహిళా మార్ట్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే - 28:**మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు ప్రణాళిక బద్ధంగా డిమాండ్ సృష్టించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

బుధవారం మంత్రి, ఖమ్మం నగరంలో 30 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఖమ్మం మహిళా మార్ట్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మహిళా సంఘాలు తయారు చేసిన పరికరాలు, వస్తువుల విక్రయం కూడా వారి ద్వారానే జరగాలని పట్టుదలతో జిల్లా కలెక్టర్, మహిళా మార్ట్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. దళారులకు లాభం వెళ్లకుండా మహిళా సంఘాలు లాభ పడాలనే ఆకాంక్షతో ప్రభుత్వం మహిళా మార్ట్ ఏర్పాటు చేసిందని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాలు తయారు చేసే వస్తువులను విక్రయించేందుకు హైదరాబాదులోని శిల్ప కళారామం వేదికలో అవకాశం కల్పించారని తెలిపారు. అదే విధంగా ఖమ్మం నగరంలో ప్రయోగాత్మకంగా ఖమ్మం మార్ట్ ఏర్పాటు చేసామని తెలిపారు.

ఖమ్మం నగరంలో నాలుగు వైపులా ఉన్న నాలుగు మార్కెట్లలో కూడా మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా మార్ట్ లాంటి సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ముదిగొండ మహిళలు బ్యాగులు తయారు చేశారని, బ్రాండెడ్ షాపుల కంటే చాలా బాగా ఉన్నాయని అన్నారు.

మనం తయారు చేసిన వస్తువుకు వ్యాపారం జరగాలంటే అన్ని చోట్ల ప్రదర్శనలు చేయాలని మంత్రి సూచించారు. బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ వంటి జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా చిన్న, చిన్న స్టాల్స్ వంటివి ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులు మన ప్రజలు వాడుకునేలా తయారు కావాలని అన్నారు. మన వస్తువులు పక్క దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని మంత్రి తెలిపారు.

మన పిల్లలు బాగా చదువుకుంటేనే పేదరికం నుంచి బయటకు వస్తామని, పిల్లలను లింగ బేదం లేకుండా ఉన్నత చదువులు చదివించాలని మంత్రి సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలను ప్రత్యేకంగా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మన ఖమ్మం జిల్లాలో ప్రత్యేకంగా టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్, మహిళలకు లాభం కలిగేలా అనేక కార్యక్రమాలను ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

6 నెలల క్రితం మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల కోసం ప్రత్యేకంగా మహిళా మార్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. మహిళలకు ఉత్పత్తులు తయారు చేయడంతో పాటు వాటి ప్యాకింగ్, మార్కెటింగ్ ఎలా చేయాలి, దళారులు లేకుండా లాభం పూర్తి స్థాయిలో మహిళలకు అందాలని మార్ట్ ఏర్పాటు చేశామని అన్నారు.

మహిళా సంఘాల్లోని మహిళలకు మార్ట్ నిర్వహణపై శిక్షణ కూడా అందించామని అన్నారు. ఖమ్మం నుంచి వచ్చే ఫలితాలను దృష్టిలో ఉంచుకుని మిగిలిన మున్సిపాలిటీ లలో కూడా ఇటువంటి మార్ట్ ఏర్పాటుకు భవిష్యత్తులో చర్యలు తీసుకుంటామని అన్నారు.

జిల్లాలో మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే 20 రకాల వస్తువులు మన జిల్లా బ్రాండింగ్ తో ఏర్పాటు చేశామని అన్నారు. మన జిల్లా వాసుల కోసం మన మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు ఖమ్మం మహిళా మార్ట్ లో ఎటువంటి కల్తీ లేకుండా పూర్తి నాణ్యతతో కూడిన పదార్థాలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

మహిళా మార్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను మంత్రి ప్రారంభించి, టీ త్రాగారు.

అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకాష్ నగర్ 29వ డివిజన్ లో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 60 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు నాణ్యతతో పది కాలాలపాటు ఉండేలా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పూనుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, ఆర్డీఓ నరసింహా రావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, కార్పొరేటర్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగ మహిళల చే షీ రాక్స్ సెంటర్ల ఏర్పాటు.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మహిళల ఆర్థిక ఉన్నతిని కాంక్షిస్తూ జిరాక్స్ సెంటర్ల కేటాయింపు
- రఘునాథ పాలెం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో షీ రాక్స్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -28:**ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగ మహిళలచే షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం రఘునాథపాలెం మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకం లో మహిళల అర్థిక ఉన్నతిని కాంక్షిస్తూ గార్లపాటి రమాబాయి కి మంజూరైన షీ రాక్స్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ, దివ్యాంగులకు ఉపాధి కల్పించేలా షీ రాక్స్ పేరిట ప్రభుత్వ కార్యాలయాల వద్ద కంప్యూటర్ తో కూడిన జిరాక్స్ సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని, ఇందులో భాగంగా రఘునాథ పాలెం మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద షీ రాక్స్ సెంటర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.

తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద జిరాక్స్ షాపు కు మంచి డిమాండ్ ఉందని, దివ్యాంగులకు సౌకర్యవంతంగా ఉపాధి పొందే అవకాశం ఉందని అన్నారు. సిటిజన్ సర్వీస్ సెంటర్, స్కానింగ్, నామినేషన్ వంటి సౌకర్యాలతో భవిష్యత్తులో విస్తరణకు కూడా అవకాశం ఉంటుందని అన్నారు.

సిటిజన్ సర్వీస్ సెంటర్, జిరాక్స్ షాపులను ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద దివ్యాంగులైన మహిళలకు ప్రతి మండల కేంద్రంలో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ముందుగా దివ్యాంగులకు కేటాయించి జిరాక్స్ కేంద్రాలు ప్రారంభిస్తామని, అనంతరం దశల వారీగా మహిళలకు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో షీ



రాక్స్ సెంటర్ లను కేటాయిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, రఘునాథ పాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యెండూరి రాఘవ బ్లడ్ బ్యాంక్ ప్రారంభం




**అమలాపురం సికె న్యూస్ ప్రతినిధి** అమలాపురం కాలేజీ రోడ్లో మే 28న బుధవారం ఉదయం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దుర్గారావు దొర "హైప్ బ్లడ్ బ్యాంక్ – యెండూరి రాఘవ నాగేశ్వరరావు బ్లడ్ సెంటర్" ను ప్రారంభించారు.

నిర్వాహకులు యెండూరి రాఘవ నాగేశ్వరరావు మాట్లాడుతూ, "హైప్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ప్రజలకు అత్యుత్తమ రక్త సేవలుఅందించడమే మా ధ్యేయం. ఇది పూర్తిగా ప్రజాసేవకు అంకితమైన కేంద్రం," అని తెలిపారు. ఆయన ఈ సంస్థ విశిష్టతను తెలుపుతూ

ఈ సెంటర్ కోనసీమ జిల్లాలో తొలి సారిగా అత్యాధునిక కంప్యూటర్ పరికరాలు, నూతన సాంకేతికతతో ఏర్పాటయ్యింది. ఇందులో ఓల్ బ్లడ్, ఎర్రరక్త కణాలు( ఆర్ బి సి) , ప్లాస్మా, ప్లేట్లెట్స్, లోకోసైట్స్, సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్ (ఎస్ డి పి), సింగిల్ డోనర్ ప్లాస్మా (ఎస్ డి పి) వంటి రక్త భాగాలు సేకరించి, అత్యంత అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల పర్యవేక్షణలో నిల్వ చేసి, అవసరమైన వారికి సమయానికి అందించనున్నారు అని తెలిపారు.

ఈ బ్లడ్ సెంటర్ 24/7 అందుబాటులో ఉంటుంది, అంటే ఏ సమయంలో అయినా అత్యవసర రక్త అవసరాల కోసం ప్రజలు సేవలు పొందవచ్చు.

అలాగే, బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించేందుకు కావలసిన అన్ని సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయి. సంస్థలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు బ్లడ్ క్యాంప్ నిర్వహించాలనుకుంటే ముందస్తు సమాచారం ద్వారా సెంటర్ తో సమన్వయం చేసుకోవచ్చు.

ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపమాక లో యోగా శిక్షణ కు విశేష స్పందన





**నక్కపల్లి –సికె న్యూస్ ప్రతినిధి :** మండలంలోని ఉపమాక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద బుధవారం యోగాంధ్ర మండల స్థాయి ప్రోటోకాల్ యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా ఎంపీడీవో డీ సీతారామరాజు, ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ కే రఘు,ఎంఈవో కె.నరేష్ యోగాంధ్ర కార్యక్రమం గురించి వివరించారు. ప్రోటోకాల్ యోగా శిక్షణా తరగతులను ఉద్యోగులు సద్వినియోగపరచుకుని, ఒక్కొక్కరు 50మందికి శిక్షణ ఇవ్వాలన్నారు. యోగా గురువు దవరసింగి రాంబాబు, మాస్టర్ యోగా ట్రైనర్లు సీ.హెచ్ ప్రసాద్,ఆదిత్య రుత్విక్ , ఉద్యోగులకు యోగాసనాలు, ప్రాణాయామంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమం లో ఉపమాక ఆలయ మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు, ఉపాధ్యాయులు సీ హెచ్ సత్యనారాయణ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు 75% సబ్సిడీ వర్తింప చేయాలి





**నక్కపల్లి సికె న్యూస్ ప్రతినిధి** మత్స్యకారులకు ప్యాకేజీ వర్తింపచేయాలని విజయవాడలో జరిగిన తీర ప్రాంత మత్స్యకారుల సమైక్యవేదిక మత్స్య కార నాయకుడు పిక్కి కోదండరావ్ అన్నారు.బుధవారం రౌండ్ టేబుల్ సమావేశంలో కోదండరావు మాట్లాడుతూ మత్స్యకారులకు డబ్భై శాతం సబ్సిడీతో ఇంజిన్లు, వలలు అందజేయాలన్నారు. రాష్ట్రంలో ఇచ్ఛాపురం నుండి నెల్లూరు జిల్లా తడ వరకు మత్స్యకారులు అనేక ఇబ్బందులు గతంలో గురయ్యామని ఆయన అన్నారు . ఈ కూటమి ప్రభుత్వం మత్స్యకారులు మత్స్యకారుల మొరను విని ఆ దిశగా అభివృద్ధి చేయాలన్నారు. తీరంలో పరిశ్రమల ఏర్పాటుతో మత్స్యకారులు పూర్తిగా జీవన భ్రూతికి నష్టం వాటిల్లుతుందని సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారులను తరలిస్తే ప్రత్యేకంగా ప్యాకేజీ అందజేయాలని ఆయన అన్నారు. ఇచ్ఛాపురం నుండి తడవరకు మత్స్యకారులందరినీ ఏకం చేసి వారందరిని ఒకే తాటిపైకి తెచ్చి మత్స్యకారుల ఐక్యత ఏంటో సాటి చెప్పాలన్నారు మత్స్యకారుల అభివృద్ధిమత్స్యకార నయకులంతా కృషి చేయాలని రాజయ్యపేట మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు తెలిపారు

# కూతురు పుట్టిన ఇల్లు కళకళలాడుతూ ఉంటుంది.......



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పు వస్తేనే అడపిల్లలకు సమానత్వం**
**పురుషులతో పోటీపడుతూ ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు.**
**నగరంలోని ద్వారకనగర్ లో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -28:**సామాజికంగా తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పు వస్తేనే అడపిల్లలకు సమానత్వం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ, ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరం 51వ డివిజన్ ద్వారకనగర్ లో బేగం కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు అందంగా ఇంటిని ఆలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం.. అమ్మాయిలు ఐపీఎస్, ఐఎఎస్, పోలీస్, డాక్టర్, టీచర్, లాయర్, సైంటిస్ట్, పైలెట్ పలు రంగాల్లో ఉన్నతంగా రాణించాలనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఘన స్వాగతం పలికారు. షాజీదాబేగం-అఖీల్ దంపతులకు 12 ఫిబ్రవరి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాప తల్లిదండ్రులతో పాటు నాన్నమ్మ, పెద్దనాన్న, పెద్దమ్మ బంధువులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, నూతన దుస్తులు, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని రంగు రంగుల పూలతో ముస్తాబు చేసిన ఊయలలో వేసి పాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. సమాజానికి ఆడపిల్లల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు ఈ కార్యక్రమంలో ఆడబిడ్డలను ఆశీర్వదించడం చూస్తుంటే సంతృప్తి కలుగుతుందని ఆనందం వెలిబుచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సమాజంలో మహిళలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుంటున్నారని, ఆడపిల్లలను బాధ్యతగా పెంచి పోషించి బంగారు భవిష్యత్‌ను కల్పించాలని కోరారు. ఆడబిడ్డ పుట్టిన తల్లిదండ్రులు అదృష్టవంతులు అని అన్నారు. అమ్మాయిలను మగవారితో పమానంగా విద్య, వైద్యం, న్యాయం, సంరక్షణ, సామాజిక ఎదుగుదలకు అవకాశాలు కల్పించాలని సూచించారు. ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివద్ధి పదంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని, మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కషి చేయాలని తెలియజేశారు.

అమ్మాయిలు గొప్ప స్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే మనకు అమ్మ పుట్టినట్లు భావించాలని కలెక్టర్ సూచించారు.

మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.

ఆనతరం పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి మా పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా మా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిదుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిడిపివో బి. వీరభద్రమ్మ, సూపర్వైజర్ విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు





**రాష్ట్ర అంగన్వాడి డ్వాక్రా సంఘాల ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండి కమల**

**సికె న్యూస్ ప్రతినిధి** తెలుగు వారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని, సమాజమే దేవాలయం అని ప్రకటించి పేద ప్రజల సంక్షేమానికి నిరంతరం శ్రమించి, తెలుగు చిత్ర రంగాన ధృవతారవై వెలిగి తెలుగు ప్రజల గుండెల్లో నటరత్నగా నిలిచారని రాష్ట్ర అంగన్వాడి డ్వాక్రా సంఘాల ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండి కమల అన్నారు. బుధవారం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా జరిగిన సభలో ఆమె ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా స్త్రీల సంక్షేమానికి నిరంతరం శ్రమించారని ఆడపడుచులకు అండగా ఆస్తి హక్కును ప్రసాదించి అన్నగా వాళ్ళ హృదయాల్లో నిలిచారని ఆమె అన్నారు. ఇటు సినీ రంగం లోనూ రాజకీయ రంగంలోనూమగటం లేని మహారాజుగా ఖ్యాతి ని పొందాలని కమల అన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు వస్త్ర దానం చేశారు. అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు, సీనియర్ తెలుగు లెక్చరర్, 'నడక కవి' డాక్టర్ నల్లా నరసింహమూర్తి "నట పరిపాలన సార్వభౌముడు నందమూరి తారక రాముడు "అనే కవితను చదివారు కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ బీ.వి.వీ సత్యనారాయణ ఎన్టీఆర్ పై పద్య కవితలు చదివారు.ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**నక్కపల్లి సికె న్యూస్ ప్రతినిధి** పాయకరావుపేట శాసనసభ్యులు మరియు రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత గారు ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆదేశాల మేరకు మండల పార్టీ ప్రెసిడెంట్ కి గింజాల లక్ష్మణరావు ఆదేశాలు మేరకు బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టి పంచారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు అడ్డూరి లోవరాజు చిలుకూరి సూర్యనారాయణ రాజు (పెంకులు రాజు గారు) మీగడ సత్యనారాయణ అడ్డూరి నాగభూషణం దేవరపు లోవరాజు కర్రీ సత్యనారాయణ మీసాలు ఉమామహేశ్వరరావు నున్న కాశి ఎస్.కె అజీమ్ కోసూరు శీను నడిగట్ల రమణ పచ్చి పులుసు నాగేశ్వరరావు గిడుతూరి వెంకటరమణ సకురు స్వామి కొల్లాటి నాగు మొండి నానాజీ, కొబ్బరి చెట్టు వీరబాబు, బత్తులు నవీన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## విస్తరణకు వేళాయె

తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు లైన్ క్లియర్ అయింది. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లు అధినాయకత్వంతో చర్చించిన అనంతరం విస్తరణకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు తెలిసింది. తెలంగాణ కేబినెట్ లో మొత్తం ఆరు ఖాళీలు ఉండగా అందులో ప్రస్తుతం ఐదింటిని భర్తీ చేయడానికి హైకమాండ్ అంగీకరించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చినప్పటికీ విస్తరణకు ముహూర్తం మాత్రం ఇంకాఖరారు కాలేదు. శు భముహూర్తాలు ఈ నెల మొదటి వారంతో ముగియనుండటంతో ఈ రోజు విస్తరణ జరిగే అవకాశముందని కూడా కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీతో చర్చించిన అనంతరం విస్తరణకు రెడీ అయినట్లు సమాచారం.

**ఆశావహులు ఎక్కువే...**

బీసీ సమాజికవర్గం నుంచి ఇద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. రెడ్డి సామాజికవర్గం నుంచి కూడా ఇద్దరి పేర్లు ఉన్నాయి. ఎస్టీ సామాజికవర్గం కింద బాలూ నాయక్ పేరు ఖరారయ్యే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. ఇక రెడ్డి సామాజికవర్గంలో సుదర్శన్ రెడ్డితో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు బలంగా వినిపిస్తున్నా ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం లేకపోవడంతో సుదర్శన్ రెడ్డికే అవకాశాలున్నాయంటున్నారు. మరొక వైపు ఎస్సీ సామాజికవర్గం కింద గడ్డం వివేక్ పేరు కూడా పరిశీలనలో ఉంది. గడ్డం వివేక్ కు మంత్రి పదవి ఇస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కూడా ఇవ్వాల్సి వస్తుందని భావిస్తే ఆయన స్థానంలో మరొకరికి అవకాశం దక్కే ఛాన్సు ఉందని అంటున్నారు.

**బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని...**

బీసీ కోటాలో వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. బీసీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా మంత్రివర్గంలో ఎంపిక చేయాలని కూడా అధినాయకత్వంతో రేవంత్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. ఇక హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాలకు కూడా కేబినెట్ లో ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ ఎక్కువగా వినిపిస్తుంది. అయితే దీనిపై ఇంకా నిర్ణయం జరగలేదంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుండగా ఇప్పటి వరకూ విస్తరణ జరగక పోవడంతో నాయకుల్లోనూ, ఆశావహుల్లోనూ అసంతృప్తి ఎక్కువగా ఉంది. మల్లికార్జున ఖర్గే తో సమావేశం జరిగిన తర్వాత ముహూర్తం విస్తరణకు ఫిక్స్ అయ్యే అవకాశాలున్నాయని తెలిసింది. మరోసారి ఈ నెల 30వ తేదీన ఢిల్లీకి వెళ్లి ముహూర్తాన్ని నిర్ణయించనున్నారు.

# పిక్కకు పోషణ



అర్ధరాత్రి మంచి గాఢనిద్రలో ఉండగా పిక్క కండరాలు పట్టేయటం, తీవ్రమైన నొప్పితో నిద్రలోంచి లేవటం చాలామందికి అనుభవమే. ఇది వృద్ధుల్లో మరింత ఎక్కువ. పిక్కలు పట్టేయటానికి ప్రధాన కారణం కదలికలకు తోడ్పడే చలన నాడులు వేగంగా, మాటిమాటికీ ఉత్తేజితం కావటం. వయసు మీద పడుతున్నకొద్దీ ఈ నాడులు క్షీణిస్తూ వస్తాయి కాబట్టి వృద్ధాప్యంలో మరింత ఎక్కువగా పిక్కలు పట్టేస్తుంటాయి. అరవై ఏళ్లు పైబడ్డవారిలో సుమారు మూడింట ఒకరు, 80 ఏళ్లు దాటినవారిలో దాదాపు సగం మంది పిక్క కండరాలు పట్టేయటంతో సతమతమవుతుంటారు. కండరాలు బలంగా ఉండటానికి, పిక్కలు పట్టేయకుండా చూసుకోవటానికి వ్యాయామం కీలకమే అయినా పోషకాహారమూ ముఖ్యమే. కండరాల పనితీరును కాపాడే అలాంటి కొన్ని పోషకాలు ఇవిగో..

మెగ్నీషియం: ఇది కండరాలు వదులుగా ఉండేలా చేస్తుంది. మెగ్నీషియం మోతాదులు తగ్గితే తరచూ కండరాలు పట్టేస్తుంటాయి, బిగుసుకుపోతుంటాయి. వృద్ధుల్లో ఇది మరింత ఎక్కువ.

విటమిన్ డి: ఇది కండరాలు బలోపేతం కావటానికి, సమన్వయంతో పని చేయటానికి తోడ్పడుతుంది. క్యాల్షియాన్ని శరీరం గ్రహించుకునేలా చేయటంలో సాయం చేస్తుంది. దీంతో కండరం సరిగా సంకోచించేలా చేస్తుంది. విటమిన్ డి తగ్గితే కండర బలహీనత, కింద పడిపోయే ముప్పు పెరుగుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

విటమిన్ ఇ: యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసే ఇది రక్త ప్రసరణను పెంచుతుంది. వాపు ప్రక్రియను తగ్గిస్తుంది. ఇలా కండరాలు కోలుకోవటానికి తోడ్పడుతుంది. నిస్సత్తువను నివారిస్తుంది. కాడ్ లివర్ నూనె: ఇందులో సహజంగానే విటమిన్ డి,

ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలుంటాయి. ఇవి వాపు ప్రక్రియ తగ్గటానికి, కండరాలు కోలుకోవటానికి సహకరిస్తాయి. అందువల్ల కండరాలు బలంగా ఉండేలా చూసుకోవటానికి కాడ్ లివర్ నూనె మంచి పోషకమని చెప్పుకోవచ్చు. పిక్కలు పట్టేయటాన్ని తగ్గించుకోవటానికి, కదలికలు సాఫీగా సాగటానికి వృద్ధులకు బాగా తోడ్పడుతుంది. కదలికలకు, ఇతరుల మీద ఆధారపడకుండా ఉండటానికి, మొత్తంగా ఆరోగ్య సంరక్షణకు కండరాలే కీలకం. మెగ్నీషియం, విటమిన్ డి, విటమిన్ ఇ వంటి పోషకాలను తగినంతగా తీసుకోవటం.. అలాగే చురుకుగా ఉండటం ద్వారా కండరాలను బలంగా ఉంచుకోవచ్చు. ఆహారం, అవసరమైతే మాత్రలు లేదా తేలికైన జీవనశైలి మార్పులతో కండరాలను కాపాడుకోవటం మీద శ్రద్ధ పెట్టాలి. ముఖ్యంగా వయసు మీద పడుతున్నకొద్దీ హాయిగా జీవించటానికి ఇది అత్యవసరమని గుర్తించాలి.

### ఆధ్యాత్మికం : బుద్ధి అంటే ఏంటీ.. బుద్ధి లేకపోతే వచ్చే నష్టాలు ఏంటీ..

# యోగస్థితి లేకపోతే బుద్ధి ఉండదా..?

కర్మాచరణం.. బుద్ధి యోగంతో చెయ్యమని కదా చెప్పింది. ఆ బుద్ధి అన్ని సమయాల్లో సరిగ్గా పని చేయకపోవటానికి కారణం ఏమిటి? ఇష్టపడి కానీ, అయిష్టంతో కాని ఇంద్రియాలతో వ్యవహరించినట్టయితే మానవుడు ఇంద్రియాలలోనే నివసించటం జరుగుతుంది. ఏదైనా కావాలనే అభిలాషతోనైనా నిరంతరం తలుచుకుంటూ ఉండవచ్చు. కోరికని జయించాలనే భావంతో దానినే అనుక్షణం తలచుకుంటూ ఉండవచ్చు.రెండు సందర్భాలలోనూ ఇంద్రియాలకి లక్ష్యాలైన వాటిని తలచుకుంటూ ఉండటం వల్ల వాటితో సంబంధం ఏర్పడుతుంది. సంబంధం వల్ల కోరిక కలుగుతుంది. తెలియని వస్తువు కావాలనిపించదు కదా. ముందుగా ఇష్టం లేని వస్తువు మీద కోరిక కలుగుతుంది. దీనినే వైరభక్తి అనవచ్చునేమో. దీనికి ఉదాహరణగా ప్రస్తుత కాలంలో చాలామందికి ఉన్న చాలా అలవాట్లని (మద్యం, పొగాకు, గంజాయి మొదలైనవి) చెప్పవచ్చు. ఇవి కావాలని ఎవరూ. అనుకోరు. మొదటిమారు రుచి చూసినప్పుడు నచ్చకపోయినా, వాటి సాన్నిహిత్యం వాటికి అలవాటు పడేట్టు చేస్తుంది. అంటే ఇష్టం వల్ల మాత్రమే కాదు, తీవ్రమైన అయిష్టం వల్ల కూడా సంగం కలుగుతుంది. సంగం వల్ల కోరిక కలుగుతుంది. కోరిక క్రోధానికి దారి తీస్తుంది. ఎట్లాగంటే. అనుకున్న కోరిక తీరకపోయినా, తీరటానికి అవరోధాలు కలిగినా వచ్చేది కోపమే కదా. ఆ కోపం నిలబడిపోతే అది క్రోధం అవుతుంది. కామము.. క్రోధము జంటగా ఉంటాయి. క్రోధం ఉన్నప్పుడు. తెలివికి పొర కమ్ముతుంది. దీనివల్ల అంతకుముందు. తెలిసిన విషయాలు కూడా గుర్తు రావు. మామూలుగా కూడా కోపంలో ఒకదానికి బదులు మరొకటి చేయటం, అసలు విషయం గుర్తురావటం లేదని బాధపడుతూ ఉండటం గమనించవచ్చు. తెలిసిన మంచి విషయాలే మరపుకి రావటంతో బుద్ధి నశిస్తుంది. బుద్ధి నశిస్తే సమస్తం నాశనమైనట్టే కదా..!

బుద్ధి నశించకుండా దానితో కలిసి ఉండటం (బుద్ధి యోగం) వల్ల రాగద్వేషాలు తొలగిపోతాయి. అంటే తీవ్రమైన ఇష్టం కానీ, అయిష్టం కాని ఉండవు. ఇంద్రియాలు ఇంద్రియార్థాలలో వర్తిస్తున్నా ఇంద్రియాలు తన ఆధీనంలోనే ఉంటాయి. సమర్థుడైన యజమాని ఆధీనంలో ఉన్న సేవకులలాగా ఇంద్రియాలు వర్తిస్తూ ఉంటాయి. యజమాని మంచి వాడైనప్పుడు సేవకులు బలవంతంగా కాక ప్రేమతో, ఇష్టంగా పనిచేస్తారు.. అప్పుడు సేవకులు తాము చేసే పనిని సంతోషంగా చేస్తారు. వారికి కూడా ఆనందం లభిస్తుంది – జీత భత్యాలతో పాటు. అదేవిధంగా ఇంద్రియాలు తన అధీనంలో ఉన్నప్పుడు కన్ను తనకి నచ్చిన రూపంలో.




వర్తిస్తున్నా, చెవి తనకి ఇష్టమైన శబ్దమునందు వర్తిస్తున్నా, నాలుక కోరిన రుచియందు వర్తిస్తున్నా, ముక్కు తనను ఆకర్షించిన వాసనను ఆస్వాదిస్తున్నా, శరీరం స్పర్శను ఆనందిస్తున్నా అవి తన ఆధీనంలో ఉంటాయి. వాటిని నిరోధించే ప్రయత్నం చేస్తే ఎదిరించటానికి సిద్ధం అవుతాయి. వాటిపై నిఘా ఉంచి వాటి పనిని వాటిని చేసుకోనిస్తే మంచిది. కాస్త అలుసు ఇస్తే మాత్రం నెత్తికెక్కి పెత్తనం చేస్తాయి. బానిసని చేసుకుంటాయి. అంటే అతిగా ఇష్టపడ్డా, కోప్పడ్డా సంగమే కదా. ఇంద్రియాలు తన ఆధీనంలో ఉంటే అభిముఖ్యం కాని, వైముఖ్యం కాని తన చేతిలోనే ఉంటాయి కాని ఇంద్రియాలకి ఉండని స్థితి వస్తుంది. అంటే ఇంద్రియాల మీది పెత్తనం మనసు చేతిలో నుండి బుద్ధి చేతికి అప్పచెప్పటం జరుగుతుంది. అప్పుడు మనిషి తన పట్ల విధేయత ఉన్న తనలోని భాగాలు ఉన్నవాడు అవుతాడు. దీని వల్ల జీవుడు ప్రసన్నంగా ఉంటాడు. కదలని నీటిలో ఆకాశం, సూర్యుడు, చంద్రబింబం, నక్షత్రాలు మొదలైన శాశ్వత తత్వాలు యథాతథంగా ప్రతిబింబించినట్టురాగద్వేషాదుల చేత, ఇతరుల గురించి, వస్తువుల గురించి, అభిప్రాయాల చేత కలుషితం కాని మనసులో ఎదుటివారి యందున్న దైవీతత్వం ప్రతిబింబిస్తుంది. అదే ప్రసన్నమైన మనసు. దీనివల్ల దుఃఖానికి కారణాలైనవి అన్నీ పోతాయి. దుఃఖం పోతే మిగిలేది బుద్ధి. అదే తానై ఉండటం.

యోగస్థితి లేక పోతే బుద్ధి ఉండదు. బుద్ధి మనసుగా, ఇంద్రియాలుగా చెల్లా చెదురైపోతూ ఉంటుంది. చెదిరిన స్థితిలో, దానిలో ప్రతిబింబించే భగవత్తత్త్వం కూడా సమగ్రంగా ఉండదు. అలలున్న కోనేటిలో సూర్యుడి ప్రతిబింబంలాగా ముక్కలు ముక్కలుగా కనపడుతుంది. భగవన్మయమైన ప్రకృతి లేక వాతావరణం కల్లోలంగా ఉన్న మనసు మీద ప్రతిబింబించితే భగవంతుడుగా కాక వస్తువులుగా, కోరికలుగా, బంధుత్వాలుగా, శతృత్వాలుగా, సుఖ దుఃఖాలుగా కనపడుతుంది. కనుక దైవభావన ఉండదు.

ఇంక శాంతి ఎట్లా ఉంటుంది? శాంతి లేని వాడికి సౌఖ్యం ఉండదు కదా..

దీనికి మంచి పోలిక చెపుతాడు శ్రీకృష్ణుడు. బాగా అర్థమై వంటపట్టటానికి, ఉప్పెన వచ్చినప్పుడు గాలి వాలుకి వెడుతున్న కెరటాలు ఎటు తీసుకెళ్తే నావ అటు వెళ్ళినట్టు.. ఇంద్రియాలు అనే అలల చేత కదపబడుతున్న ప్రజ్ఞ కూడా అవి తీసుకువెళ్ళిన తీరానికే చేరుతుంది. కానీ గమ్యం అది కాదు కదా. అనుకున్న గమ్యం చేరటానిక్ ప్రజ్ఞని బుద్ధితో యోగం చెయ్యాలి. యోగం అంటే కలయిక అని కదా అర్థం. అంటే ప్రజ్ఞని బుద్ధితో చేర్చాలి. ఇదే గొప్ప నేర్పు. ఈ నేర్పు లేకపోతే లక్ష్యం చేరలేము. అందుకే 'బుద్ధి నాశాత్ ప్రణశ్యతి' అని నశించకుండా ఉండే మార్గం తెలియజేశాడు జగద్గురువు శ్రీకృష్ణుడు..



యాషిక ఆనంద్ అద్భుతమైన ఎరుపు రంగు దుస్తులలో మెస్మరైజ్ చేసింది!

# మినిమం 500 కోట్ల క్లబ్ ఛాన్సుందా?






2025 ప్రథమార్ధం నెలరోజుల్లో ముగుస్తుంది. జూలై నుంచి ద్వితీయార్ధం ప్రారంభం సినీపరిశ్రమకు ఎలా ఉండబోతోంది? అంటే భారతీయ సినీపరిశ్రమలో పలు క్రేజీ చిత్రాలు విడుదలకు రానున్నాయి. వీటిలో హృతిక్- తారక్ నటించిన వార్ 2 ఆగస్టులో విడుదల కానుండగా, అదే సీజన్ లో సూపర్ స్టార్ రజనీకాంత్ - లోకేష్ కనగరాజ్ ల డెడ్లీ కాంబినేషన్ కూలీతో బరిలో దిగుతోంది. ఇది బాషా రేంజులో మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ అని చెబుతున్నారు. ఇందులో కూలీగా నటిస్తున్న రజనీ నేపథ్యం ఉత్కంఠ పెంచుతుందని కూడా గుసగుస వినిపిస్తోంది. వార్ 2- ఆగస్టులో వస్తుండగా, ఈ చిత్రానికి పోటీగా - కూలీ - రావడం బాక్సాఫీస్ వద్ద సంఖ్యలను తగ్గిస్తుంది. ఈ రెండు భారీ సినిమాల నడుమ క్లాష్ ఏర్పడుతుందని అంచనా. అయితే ఈ రెండు సినిమాలు స్టార్ పవర్ దృష్ట్యా దర్శకుడు, బ్యానర్ దృష్ట్యా 500 కోట్ల క్లబ్ లో మినిమం అడుగుపెడతాయని అంచనా వేస్తున్నారు. బ్లాక్ బస్టర్ టాక్ వినిపిస్తే 500-1000 కోట్ల మధ్య వసూళ్లు దక్కే వీలుంటుందని భావిస్తున్నారు. అయితే ప్రజలకు థియేటర్లకు రావడానికి అవసరమైన అన్ని పరిస్థితులు అనుకూలిస్తేనే ఇది పాజిబుల్.తదుపరి ప్రభాస్ - ది రాజా సాబ్- విడుదలకు వస్తుంది. మారుతి ఈ సినిమాని పూర్తి చేసేందుకు చాలా ఎక్కువ సమయం తీసుకున్నాడు. దానికి తగ్గట్టే విజువల్స్ పరంగా స్టన్ చేస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే కన్నడ నటుడు రిషబ్ శెట్టి %-%కాంతార ప్రీక్వెల్%-%ని అక్టబర్ లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు. బాలయ్య బాబు అఖండ 2 కూడా సూపర్ ఫోర్స్ తో దూసుకొస్తోంది. బాలయ్య బాబు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో వేచి చూడాలి.



గలాజలా ఈవెంట్ కోసం మాల్వీ మల్హోత్రా సొగసైన క్రీమ్ డ్రెస్‌లో మెరిసింది

# పెద్ది మాస్ మాత్రమే కాదండోయ్..!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ బుచ్చి బాబు డైరెక్షన్ లో చేస్తున్న పెద్ది సినిమా మాస్ బొమ్మగా రాబోతుంది. పెద్ది ఫస్ట్ షాట్ చూస్తేనే చరణ్ ఊర మాస్ యాటిట్యూడ్ ఒక రేంజ్ లో ఉండబోతుందని తెలుస్తుంది. తొలి సినిమా ఉప్పెన తీసిన బుచ్చి బాబు రెండో ప్రయత్నమే గ్లోబల్ స్టార్ తో ఇలాంటి సినిమా చేయడం పెద్ద సాహసమే అని చెప్పాలి. ఐతే ఫస్ట్ షాట్ తో తన మాస్ డైరెక్షన్ స్టామినా తో ఫ్యాన్స్ ని ఖుషి చేశాడు. తప్పకుండా సినిమా వేరే లెవెల్ సెట్ చేస్తుందని నమ్మకం కలిగించాడు.పెద్ది సినిమా మాస్ అప్పీల్ తో వస్తుందని తెలుస్తుంది. సినిమాలో చరణ్ లుక్, క్యారెక్టరైజేషన్ ఇవన్నీ కూడా సంథింగ్ స్పెషల్ గా ఉన్నాయి. ఐతే ఈ సినిమాలో ఎంత మాస్ ఉందో అదే రేంజ్ ఎమోషన్ కూడా ఉంటుందని తెలుస్తుంది. అసలే అతను సుకుమార్ శిష్యుడు ఎమోషన్ లో కూడా గురువుకి తగ్గ శిష్యుడు అనిపించుకోవాలని చూస్తున్నాడు. ఉప్పెన లాంటి లవ్ స్టోరీలోనే హీరో హీరోయిన్ మధ్య లవ్ ఎమోషన్, ఫాదర్ డాటర్ మధ్య లవ్ ఎమోషన్ చాలా బాగా చూపించాడు.పెద్ది సినిమాలో కూడా కేవలం మాస్ మాత్రమే కాకుండా ఎమోషన్స్ తో కూడా ఫ్యాన్స్ ని మెప్పిస్తాడని అంటున్నారు. సినిమాలో కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. ఆయనతో వచ్చే సీన్స్ తో పాటు చరణ్ క్యారెక్టర్ లో ఎమోషన్ ఆడియన్స్ ని టచ్ చేస్తుందని అంటున్నారు. పెద్ది ఫస్ట్ షాట్ బ్లాక్ బస్టర్ అనిపించుకోగా కచ్చితంగా ఈ సినిమా చేసే సౌండ్ నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని మాత్రం అర్థమవుతుంది.పెద్ది సినిమాలో చరణ్ సరసన జాన్వి కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. సినిమాకు ఏ.ఆర్.రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాలో చరణ్ ఆట కూలీగా నటిస్తాడని తెలుస్తుండగా పెద్ది షాట్ తోనే సినిమా రేంజ్ ఏంటన్నది చూపించాడు. ఏది ఏమైనా పెద్ది తో మరోసారి బాక్సాఫీస్ రికార్డుల మీద గురి పెట్టాడు చరణ్. 2026 మార్చి ఎండింగ్ రిలీజ్ ప్లాన్ చేసిన పెద్ది సినిమాతో భారీ టార్గెట్ నే పెట్టుకున్నారు చిర యూనిట్. మరి సినిమా ఏం చేస్తుంది అన్నది చూడాలి.